
21-03-2025
శుక్రవారం
మల్కాజిగిరి
jayabherinews
JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 181 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి










# ఆరు గ్యారంటీలు గోవిందా
# అటకెక్కిన రుణమాఫీ

సూర్యాపేట జిల్లా బిఆరెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఇది అరుదైన సందర్భం, ఒక ఉత్కృష్టమైన సందర్భం. ఏన్టీఆర్ తరవాత తెలుగు గడ్డపై రెండొవ పార్టీ బిఆరెస్ పార్టీ. భూమికి మూడు పీట్లు లేనోడు కూడా అసెంబ్లీ లో ఎగిరెగిరి మాట్లాడుతుండు. 2001 లో కెసిఆర్ పార్టీ పెట్టాలనుకున్నప్పుడు జాతీయ పార్టీలు, రాజకీయ ఉద్ధండులు చాలా మంది ఉన్నారని అన్నారు. చరిత్ర చేరిపేయలేని నిజం బిఆరెస్,ఇప్పుడు మనమనుభవిస్తున్న తెలంగాణ. బిఆరెస్ కోరుతున్న అధికారం మనకోసం కాదు తెలంగాణ చారిత్రక అవసరం కోసం.

**జయభేరి, సూర్యాపేట :**

ఉమ్మడి నల్గొండ జిల్లాలో బిఆరెస్ కు ఎదురు దెబ్బ తగిలింది.. కానీ పీనిక్స్ పక్షి లాగా పైగెగిరి మళ్ళీ మీకు కాల రాత్రులు చూపిస్తాం.రేవంత్ రెడ్డి ఢిల్లీకి మూటలు పంపుతూ కమిషన్ లకోసం మాత్రమే పని చేస్తుండు. బిఆరెస్ ఓటమికి కారణం అసూయ, ద్వేషం, ఆశ పని చేసినయి అంటున్నారు..ఏతుల వెంకట్ రెడ్డి, కోతల ఉత్తమ్ కుమార్ రెడ్డి లు ఎప్పుడు అభివృద్ధి గురించి మాట్లాడలేదు.కెసిఆర్ అహంకారి అని దుష్ప్రచారం చేశింద్రు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ అద్భుత మైన బడ్జెట్ అంటుండు.ఆరు గ్యారంటీలు గోవిందా అనే పరిస్థితి దాపరించింది.రుణ మాపి అటకేక్కిం ది,49500 కోట్లు మాపీ చేయాల్సి ఉంటే 26500 కోట్లు చేస్తామన్నారు..చివరికి నలభై సార్లు ఢిల్లీకి పోయి 20 వేల కోట్లు మాత్రమే రుణమాపీ చేశాం అన్నారు. కాళేశ్వరం నీళ్లతో రెండు పంటలు పండించిన ఘనత కేసిఆర్ ది..ఆరు పీట్ల పొడుగున్న ఉత్తమ్ ఇలాకా లో చుక్క నీళ్లు లేవు.ఎస్ ఎల్ బి సి వద్ద కోమటిరెడ్డి నీళ్లు వాటర్ కలిసినయ్ అంటుండు..బిఆరెస్ కు పోయింది అధికారం మాత్రమే! పోరాట పటిమ కాదు.కాంగ్రెస్ పాలన చూస్తేనే బిఆరెస్

...మిగతాది 2 లో




# భారత సంస్కృతి కళలు చాలా గొప్పగా ఉన్నాయి

■ మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవా

**జయభేరి, హైదరాబాద్, మార్చి 20 :**

భారత సంస్కృతి కళలు చాలా గొప్పగా ఉన్నాయని మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవా తెలిపారు. హైదరాబాద్‌లో తనకు చాలా గొప్పగా స్వాగతం పలికారని, తన హృదయంలో ఈ దేశానికి చాలా ప్రాధాన్యత ఉంటుం దన్నారు. నమస్తే ఇండియాతో ఆమె ప్రసంగం మొదలుపెట్టారు. మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ ఏర్పాట్ల గురించి నిర్వహించిన మీడియా సమా వేశంలో క్రిస్టినా ప్రసంగించారు. తెలంగాణలో

...మిగతాది 2 లో



# బెట్టింగ్ మాఫియాలకు చెక్

2 లో



# నిమిషానికి 90 వేలు

**జయభేరి, హైదరాబాద్, మార్చి 20:**

కొంత కాలంగా వివాదాలకు కేంద్రంబిందువుగా ఉన్న బెట్టింగ్ యాప్స్ కేసులో పోలీసుల విచారణకు యాంకర్ విష్ణు ప్రియ హాజరయ్యారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్ కోసం ఎంత వసూలు చేస్తున్నారో వివరించారు. ఈ క్రమంలో జరిగిన లావాదేవీల వివరాలను కూడా పోలీసుల ముందు ఉంచారు. ప్రజల ప్రాణాలు తీస్తున్న బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్‌కు ఎంత ఖర్చు చేస్తున్నారో తెలిస్తే షాక్ అవుతారు. ఇదే విషయంపై పంజాగుట్ట పోలీసులకు యాంకర్ విష్ణుప్రియ షాకింగ్ నిజాలు చెప్పారు. ఆ వివరాలు తెలుసుకున్న పోలీసులే ఖంగుతున్నారు. ఇంతలా ఖర్చు చేస్తున్నారంటే వాళ్లు ఏ స్థాయిలో దందాలు చేస్తున్నారో అర్థం చేసుకోవాలని ప్రజలకు హితవు పలుకుతున్నారు. ప్రజలను నిట్టనిలువునా దోచేస్తూ వారి ప్రాణాలు తీస్తున్న బెట్టింగ్ యాప్స్ భరతం పట్టేందుకు కంకణం కట్టుకున్న పోలీసులు

...మిగతాది 2 లో



# 61 లక్షల ట్రావెల్ అలవెన్స్

**జయభేరి, హైదరబాద్, మార్చి 20:**

తెలంగాణ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ కు నోటీసులు ఇచ్చేందుకు జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ సిద్ధమైంది. యూనివర్సిటీ నుంచి వాహన అద్దెకు తీసుకున్న నిధులపై అడిట్ విభాగం అభ్యంతరం తెలిపిది స్మితా సబర్వాల్ కు నోటీసులు ఇవ్వాలని యూనివర్సిటీ అధికారులు నిర్ణయించారని సమాచారం. సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్‌ను అద్దె కారు వివాదం చుట్టుముట్టింది. ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్శిటికీ తన కారు అద్దె చెల్లింపు బిల్లులు పంపి డ్రా చేసుకున్నారని

...మిగతాది 2 లో

# మహా నగరానికి మంచినీటి గండం

2 లో

# బెట్టింగ్ యాప్స్ ప్రమోట్

■ రానా, ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండపై కేసులు నమోదు



**జయభేరి, హైదరాబాద్, మార్చి 20:**

బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన నటులు యూట్యూబర్లపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. నటులు దగ్గుబాటి రానా, ప్రకాష్ రాజ్ , విజయ్ దేవరకొండ యాంకర్ శ్యామల మొత్తం 25 మందిపై కేసు నమోదు చేశామని మియాపూర్ పోలీసులు వెల్లడించారు. మియాపూర్ ప్రగతి ఎన్ క్లేవ్‌లో నివాసం ఉంటున్న ప్రమోద్

...మిగతాది 2 లో



# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

**రాయ్ పూర్, మార్చి 20:**

ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. గురువారం ఉదయం బీజాపుర్‌దంతెవాడ సరిహద్దులో భద్రతా బలగాలుమావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 20 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు తెలుస్తోంది. ఓ జవాన్ ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు వర్గాలు చెబుతున్నాయి.మావోయిస్టులు సమావేశమైనట్టు సమాచారం

...మిగతాది 2 లో



# ఉగాది నుంచి రేషన్ పై సన్నబియ్యం

**జయభేరి, హైదరాబాద్, మార్చి 20:**

రేషన్ కార్డు దారులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త. రేషన్ కార్డుల లబ్ధిదారులకు సన్న బియ్యం ఇచ్చేందుకు రేవంత్ ప్రభుత్వం రెడీ అయ్యింది. ఉగాది నుంచి రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించింది. అంతా అనుకున్నట్టు జరిగితే సూర్యాపేట

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## అటకెక్కిన రుణమాఫీ

పాలన ఏందో ప్రజలకు అర్థం అయ్యింది.బట్టి,ఉత్తమ్ లను అడుగుతున్న నీళ్ళేందుకు రావడం లేదో ప్రజలకు చెప్పాలి.ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు. టెయిల్ ఎండ్ గ్రామాలకు నీళ్లు ఇవ్వలేక పోయిన సన్నాసులు కొంగ్రెసొళ్ళని అన్నారు. రిజర్వాయర్ లలో నీటిని కూడా వాడుకోలేకపోయారు. బీజేపీ, కాంగ్రెస్ రెండు తెలంగాణ గొంతు నొక్కుతున్నాయి.బండి సంజయ్, కిషన్ రెడ్డి రేవంత్ పై ఈగ కూడా వాళకుంట కాపాడుతున్నారు.పాద యాత్ర ద్వారా ఏప్రిల్ 27 నుండి కధం తొక్కుదాం..అసెంబ్లీ లో ప్రభుత్వం ను జగదీష్ రెడ్డి ని లదీస్తే స్పీకర్ ను అవమానించాడని సస్పెండ్ చేశారు.జగదీష్ రెడ్డి అసెంబ్లీ లో ఉంటే ఇప్పుడు మిమ్ములను కలుసుకునే అవకాశం ఉండేది కాదు.గాంధీ భవన్ లా సభ నడుపుతున్నావా అన్న మజ్లిస్ ను ఎదురుకునే దమ్ము లేదా. కౌరవ సభలో పాండవుల వలె అసెంబ్లీ లో కొట్లాడేది బిఆరెస్ మాత్రమే. వరంగల్ రజతోత్సవ సభకు భారీగా బిఆరెస్ శ్రేణులు తరలి రావాలి. కష్ట కాలం లో పార్టీ కి అండగా ఉన్న వారికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

## భారత సంస్కృతి కళలు చాలా గొప్పగా ఉన్నాయి

చాలా దేవాలయాలను సందర్శించానని పేర్కొన్నారు. భారత్‌లో భిన్నత్వంలో ఏకత్వం ఎంతో గొప్పగా ఉందని, ఎన్నో భాషలు ఉన్న అంతా కలిసి మెలిసి ఒక్కటిగా ఉండడం అనేది స్ఫూర్తినిస్తుందని మెచ్చుకున్నారు. మిస్ వరల్డ్ కూడా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని తెలిపారు. ఇక్కడ ట్రెడిషన్ చాలా బాగా నచ్చిందన్నారు.72వ మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ వేదికగా మారింది. మిస్ వరల్డ్ పోటీల్లో 140 దేశాల నుంచి అందాల బామలు పాల్గొంటారు. మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ ఏర్పాట్లను పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా జూపల్లి మాట్లాడారు. హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీల నిర్వహణను అవకాశంగా తీసుకోవాలని, మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ సిఎం రేవంత్ రెడ్డి ఆలోచన నుంచి వచ్చిందని, మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు పెట్టుబడులను ఆకర్షించవచ్చన్నారు. సుమారు 140 దేశాల వారు ఇక్కడికి వస్తారని ప్రపంచం దృష్టి తెలంగాణ రాష్ట్రంపై పడుతుందని వివరించారు. అందాల పోటీ లు అంటే ఇంకో కోణంలో చూడొద్దని ఇది ఎంతో మంది అమ్మాయిలకు, మహిళలకు, మనో ధైర్యం, సంకల్పం ఇస్తుందని జూపల్లి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవా, టిజిటిడిసి చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, టూరిజం సెక్రటరీ స్మితా సబర్వాల్, మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈఓ జూలియా మోర్లీ హాజరయ్యారు.

## 61 లక్షల ట్రావెల్ అలవెన్స్

ఆడిట్ లో తేలింది. కారుకు అద్దె పేరుతో యూనివర్సిటీ నుంచి రూ.61 లక్షల రూపాయలు బిల్లులు పెట్టి వసూలు చేసుకోవడంపై అభ్యంతరాలు మొదలయ్యాయి. ఇటీవల వర్శిటీలో నిధుల దుర్వినియోగం, అక్రమాలపై ప్రభుత్వం విచారణ జరిపిస్తోంది. ఈ విచారణలో స్మితా సభర్వాల్ కు రూ.61 లక్షలు చెల్లించినట్లు గుర్తించారు అధికారులు.వాహన అద్దె కింద తీసుకున్న రూ.61 లక్షల నిధులను తిరిగి చెల్లించాలని మరో రెండ్రోజుల్లో ఆమెకు అధికారులు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలుస్తోంది.2016 నుంచి 2024 వరకు సీఎంవో అదనపు కార్యదర్శిగా పనిచేసిన స్మితా సబర్వాల్ 90 నెలలకు గాను వాహన అద్దె కింద రూ. 61 లక్షలు తీసుకున్నారు. ఈ నిధులపై అభ్యంతరం వ్యక్తం చేసిన ఆడిట్ విభాగం...న్యాయ నిపుణుల సూచనల మేరకు ఆమెపై చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు వెల్లడించారు. స్మితా సభర్వాల్ తీసుకున్న కారు టీఎస్ 08 ఈసీ 6345 వాహనం నాన్ టాక్స్ కాదు. ఎల్లో ప్లేట్ వాహనం కూడా కాదు. ఈ వాహనం ప్రైవేటు వ్యక్తిగత వాహనం. పవన్‌కుమార్ పేరిట ఉన్నట్లు ఆడిట్ విచారణలో తేలింది. సీఎంవో ఉన్న సమయంలో స్మితా సభర్వాల్ కార్యాలయం నుంచి ప్రతి నెలా వాహనం అద్దె రశీదులు రావడంతో వర్సిటీ యాజమాన్యం డబ్బులు చెల్లించినట్లు తేల్చింది. ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ పని తీరుపై తీవ్రమైన విమర్శలు వచ్చాయి. ఇటీవల జరిపిన విచారణలో కొన్ని అవకతవకలు జరిగినట్టు తేలాయి. అందులో స్మిత సబర్వాల్ అద్దె కారు వ్యవహారం కూడా ఉంది. స్మితా సభర్వాల్ వాహనం అద్దెపై ఆడిట్ అభ్యంతరం చేయడం నిజమేనని విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ తెలిపారు.ఏజీ ఆడిట్ ఆధారంగా అంతర్గత విచారణ జరిపించామని స్పష్టం చేశారు. ఈ వ్యవహారాన్ని విశ్వవిద్యాలయం పాలకవర్గం దృష్టికి వచ్చిందన్నారు. సమావేశంలో దీనిపై విస్తృతంగా చర్చించామని తెలిపారు. దీనిపై సమగ్ర నివేదిక ప్రభుత్వానికి సమర్పించనున్నామని వర్సిటీ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వం, న్యాయ నిపుణుల సూచనల మేరకు తదుపరి చర్యలు ఉంటాయని పేర్కొన్నాయి. యూనివర్శిటీ అడిటింగ్ లో స్మితాసబర్వాల్ కు సంబంధించిన ఓ విషయం బయటపడింది. స్మితా సబర్వాల్ నెలకు రూ.63 వేలు వాహన అలెవెన్స్ తీసుకున్నట్లు అడిట్ అధికారులు గుర్తించారు. యూనివర్శిటీ నుంచి వెహికల్ అలవెన్స్ కింద మొత్తం 90 నెలలకు రూ.61 లక్షలు తీసుకోవడంపై ఆడిట్ అధికారుల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయంపై యూనివర్సిటీ బోర్డు మీటింగ్‌లో అధికారులు చర్చించారు. స్మితా సబర్వాల్ వర్సిటీ నుంచి తీసుకున్న డబ్బులు తిరిగి రాబట్టాలని బోర్డు మీటింగ్ లో నిర్ణయించినట్లు సమాచారం.ఈ విషయంపై ప్రభుత్వానికి రెండు మూడు రోజుల్లో పూర్తి నివేదిక అందించనున్నారు. అనంతరం స్మితా సబర్వాల్ కు నోటీసులు జారీ చేసి నిధులు తిరిగి రాబట్టాలని వర్సిటీ అధికారులు యోచిస్తోన్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ హయాంలో కీలక పదవుల్లో ఉన్న స్మితా సబర్వాల్ ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలు విషయంలో విచారణ ఎదుర్కొంటున్నారు. తాజాగా యూనివర్శిటీ నిధుల వ్యవహారంలో స్మితా సబర్వాల్ పేరు వినిపిస్తుంది.

## ఉగాది నుంచి రేషన్ పై సన్నబియ్యం

జిల్లాలో సీఎం రేవంత్ ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు.ప్రస్తుతం రేషన్ దుకాణాల్లో దొడ్డు బియ్యం లబ్దిదారులకు ఇస్తున్నారు. చాలా మంది నిరుపేదలు వాటినే తింటున్నారు. పండగలు లేదా బంధువులు వచ్చినప్పుడు సన్నబియ్యం కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్‌లో సన్న బియ్యం కేజీ రూ. 50 నుంచి రూ.75 మధ్య పలుకుతోంది. అంత డబ్బు పెట్టి కొనకుండా రేషన్ కార్డులపై ఉచితంగా సన్నబియ్యం ఇవ్వనుంది ప్రభుత్వం.ఒక్కో సభ్యుడికి 6 కేజీల చొప్పున ఎంతమంది ఉంటే అన్ని ఆరు కిలోలు సన్న బియ్యాన్ని ఇవ్వనున్నారు. రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల్లో సన్నబియ్యం ఏప్రిల్ ఒకటి నుంచి ఇవ్వాలని భావిస్తున్నట్లు పౌరసరఫరాల శాఖ వర్గాలు వెల్లడించాయి. గోదాముల్లో సన్నబియ్యం సిద్ధంగా ఉన్నట్లు అధికార అధికారులు తెలిపారు. ప్రస్తుతం నిల్వ ఉన్న బియ్యం రానున్న 4 నెలల కాలానికి నెలలకు సరిపోతాయని అంచనా వేస్తున్నారు. రేషన్‌కార్డు దారులకు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సన్న బియ్యం తీసుకుంటోంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 91,19,268 రేషన్ కార్డులు ఉన్నారు. 2,82,77,859 మంది లబ్ధిదారులు ఉన్నారు. కొద్దిరోజుల కిందట కొత్త రేషన్ కార్డులు పంపిణీని అంతా సిద్ధం చేశారు. వారికీ సన్న బియ్యం అందనుంది. కోటి 10 లక్షల మంది రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం ఇచ్చేందుకు కసరత్తు చేస్తోంది రేవంత్ సర్కార్.ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి పౌర సరఫరాల శాఖ దాదాపు 53.95 లక్షల టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసింది. కొనుగోలు చేసిన వడ్లను మిల్లర్లకు అందజేశారు. అక్కడ కస్టమ్ మిల్లింగ్ రైస్ చేసి వాటిని గోదాముల్లో నిల్వ చేశారు. గతంలో కంటే ఈసారి కొనుగోలు కేంద్రాలకు సన్న వడ్లు అధికంగా వచ్చాయని ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. సన్న, దొడ్డు వడ్లను వేర్వేరుగా నిల్వ చేసిన అధికారులు వాటిని మిల్లింగ్ చేయించారు.

## బెట్టింగ్ యాప్స్ ప్రమోట్

శర్మ ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.బెట్టింగ్ యాప్ ప్రమోట్ చేసిన వారిపై 318 (4) బీఎన్ఎస్,3,3 (ఎ),4 టీఎస్‌జీఎ,66డి ఐటీఏ చట్టం 2008 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు సమాచారం. నటులు, యూట్యూబర్స్ కు ఫాలోవర్స్ అధికంగా ఉండడంతో పైసలకు ఆశపడి యువతను తప్పుదోవ పట్టించే విధంగా బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నారని నెటిజన్లు మండిపడుతున్నారు. గతంలో బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన యూట్యూబర్లు, నటులు ఇమ్రాన్ ఖాన్, హర్ష సాయి, టెస్టీ తేజ, కిరణ్ గౌడ్, విష్ణుప్రియ, శ్యామల, రీతూ చౌదరి, బండారు షేషయాని సుప్రిత, అజయ్, సన్నీ, సుధీర్‌లపై కేసులు నమోదైన విషయం తెలిసిందే.

# బెట్టింగ్ మాఫియాలకు చెక్

**ఒకర్ని చూసి మరొకరు. ఈజీ మనీ. ప్రమోషన్ చేసేద్దాం, పైసలు పట్టేద్దాం. ఇదీ గత కొన్నాళ్లుగా సోషల్ మీడియాలో ఇన్ ఫ్లూయెన్సర్లు వ్యవహరిస్తున్న తీరు. తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ పుట్ట పగలడంతో చాలా మంది ఫోన్లు స్విచాఫ్ చేసుకుని అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఇంకొందరైతే.. తమకు తెలియకుండా చేశాం..**



క్షమించాలంటూ వీడియోలు రిలీజ్ చేస్తున్నారు. ఇంకొందరు బెట్టింగ్ యాప్ ప్రమోషన్లు చేసినా చేయలేదని ఇంకా బుకాయించే పరిస్థితిలో ఉన్నారు.తెలిసి చేసినా తెలియక చేసినా తప్పు తప్పే. కొందరు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు ఫేక్ ప్రమోషన్ చేసిన వారున్నారు. సక్సెస్ స్టోరీలంటూ కబుర్లు చెప్పిన వాళ్లున్నారు. లింకులు ఇచ్చి జాయిన్ అవ్వాలంటారు. ఫేక్ ప్రామిస్‌లు కూడా చేస్తుంటారు. డబ్బులు గ్యారెంటీ నాది పూచీ అంటారు. సో ఇవన్నీ బెట్టింగ్ రొంపిలోకి దింపడమే. కేవలం మాటతో చెప్పకుండా అన్నీ ఫేక్ ప్రచారాలతో జనం నిండా మునిగేలా చేసిన వారెందరో. ఇప్పుడు వారందరి భరతం పట్టేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. మోసపోయిన వారు, సామాజిక కార్యకర్తలు చాలా మంది కంప్లైంట్లు కూడా చేస్తున్నారు.బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న సోషల్ ఇన్ ఫ్లూయెన్సర్లది ఒక తప్పైతే.. ఈ గేమింగ్ ను నడిపిస్తున్న వారిది మరో ఇష్యూ. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై తెలంగాణలో బ్యాన్ ఉన్నప్పటికీ ఆయా వెబ్‌సైట్ల వినియోగానికి ఇక్కడి ప్రజలను ఎలా అనుమతిస్తున్నారంటూ సంబంధిత వెబ్‌సైట్ల నిర్వాహకులు, ఇంటర్నెట్ ప్రొవైడర్లను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇటీవలే నిలదీసింది. పలు బెట్టింగ్, గేమింగ్ కంపెనీలకు నోటీసులు జారీ చేసింది. తెలంగాణలో నమోదైన ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు, లోకల్ బ్యాంకు ఖాతా ఉన్న వ్యక్తులకు నిషేధిత గేమింగ్ సైట్లలో లాగిన్ అయ్యేందుకు అవకాశం ఎందుకిస్తున్నారని ప్రశ్నలు సంధించారుఇదీ గత కొన్ని రోజులుగా అందరినీ పోలీసులు అలర్ట్ చేస్తూ ఇస్తున్న మెసేజ్. ఎందుకంటే తెలుగు రాష్ట్రాల్లో సిచ్యువేషన్ చేయిజారిపోయింది. బెట్టింగ్ యాప్ లతో పరిచయం లేకపోయినా తాము ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫాంలలో ఫాలో అయ్యే వారు చెప్పుడు మాటలు విని జేబులు, ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు. కొందరైతే అప్పుల పాలై వాటిని కట్టలేక ప్రాణాలు తీసుకున్నారు. ఇంకొందరైతే అప్పుల ఊబి నుంచి బయటపడలేకపోతున్నారు.సక్సెస్‌కు, సంపాదనకు షార్ట్ కట్స్ అంటూ ఏవీ లేవు. షార్ట్ కట్స్ లో వెళ్తే చివరకు మిగిలేది కష్టాలు, నష్టాలే. డ్రగ్స్, బెట్టింగ్స్ ఒకదానికొకటి ఇంటర్ లింక్. ఎలా ఉందో చూద్దాం అని ఒక్కసారి ముట్టుకుంటే వదిలి పెట్టవు. వ్యసనంగా మారుతాయి. చివరికి బానిసలుగా చేసుకుంటున్నాయి. ఫైనల్ గా నిండా ముంచేస్తాయి. జీవితాన్ని ఆగం చేస్తాయి.

చక్కగా సంపాదించుకునే వారు కూడా చిన్న గేమ్ చిటికెలో ఆడేద్దాం, లక్షలు కోట్లు కొల్లగొడుదాం అనుకుంటున్నారు. చివరికి అన్నీ కోల్పోతున్నారు. ఆ భ్రమల నుంచి బయటపడేసరికి ఏమీ లేకుండా చేసుకుంటున్నారు. ఇదీ తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ మాయలో పడిన వారి దుస్థితి.సో ఇప్పుడు అసలు మ్యాటర్ ఏంటంటే నిషేధిత బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసిన వారి భరతం పడుతున్నారు పోలీసులు. సబ్ స్క్రైబర్లు ఎక్కువగా ఉంటే చాలు.. ఒకరిని చూసి మరొకరు బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తూ ఎవరు ఎటు మునిగితే మాకేంటి అనుకుంటూ వీడియోలు చేశారు. ఏపీ, తెలంగాణలో బెట్టింగ్ యాప్స్ పై బ్యాన్ ఉంది. కానీ తమ ఫాలోవర్లను తెలివిగా ట్రాప్ చేసి టెలిగ్రామ్ గ్రూప్ లో చేరాలని చెప్పి.. అక్కడ నిషేధిత లింకులు వేస్తూ ఇన్‌స్టాల్ చేసి ఆడిస్తూ.. డబ్బులు లేకపోతే మొదటగా ప్రమోషన్ గా కొంత ఇప్పిస్తూ రొంపిలోకి దింపి నిలువుదోపిడీ జరిగిపోయేలా చేస్తున్నారు. ఏదో ఒక రోజు పాపం పండుతుంది కదా.. ఇప్పుడు తెలుగు నాట బెట్టింగ్ యాప్స్ ఇష్యూ హాట్ డిబేట్ గా మారింది.లేటెస్ట్ గా 11 మంది యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. అందరి సోషల్ మీడియా అకౌంట్లు చెకింగ్ నడుస్తోంది. డిలీట్ చేసినా సరే యూట్యూబ్, గూగుల్, ఫేస్ బుక్ కంపెనీలతో మాట్లాడి వాటిని రిట్రైవ్ చేయిస్తారు. ఆధారాలన్నీ సేకరించి చర్యలకు రెడీ అవుతున్నారు పోలీసులు. ఇమ్రాన్ ఖాన్ అనే యూట్యూబర్ ఎథిక్స్ లేని చెత్త వీడియోలు చేస్తున్నాడని పోలీసులు అంటున్నారు. సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ల ముసుగులో ఏది చేస్తామన్నా కుదరదు అంటున్నారు. ప్రెజెంట్ కొందరు ఫోన్లు స్విచాఫ్ చేసుకుని పరారయ్యారు. ఇంకొందరు అండర్ గ్రౌండ్ కు వెళ్లిపోయారు. కానీ ఎప్పటికైనా బయటకు రావాల్సిందే కదా. మొన్నటిదాకా లోన్ యాప్ లు, వేధింపులు, ఆత్మహత్యలు. ఇప్పుడు బెట్టింగ్ యాప్ ల గొడవ. చిన్నా చితకా ఇన్ ఫ్లూయెన్సర్లే ఈ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్నారని అనుకున్నారంతా. కానీ డీప్ గా వెళ్తే డీల్స్ అన్నీ డీకోడ్ అవుతున్నాయి.

హీరోయిన్లు, సెలబ్రిటీలు, యూట్యూబ్ స్టార్లు ఒక్కరేమిటి చాలా మందికి బెట్టింగ్ మాఫియా లింకులు తెరపైకి వస్తున్నాయి. అంతా ఇల్లీగల్. అయినా సరే డబ్బులకు కక్కుర్తి పడి.. భయం లేకుండా ప్రమోట్ చేసేశారు. కానీ ఇప్పుడు అందరి మ్యాటర్ బయటికొస్తోంది. ఇల్లీగల్ బెట్టింగ్ యాప్స్ కామన పబ్లిక్ కు అందుబాటులో ఉండవు. వాటి పేర్లు కూడా చాలామందికి తెలియవు. ఎక్కడుంటాయి, ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలన్నవి పబ్లిక్ డొమైన్ లో ఉండవు. apk ఫైల్స్ రూపంలో, సైబర్ సెక్యూరిటీకి దొరక్కుండా ఫోన్లలోకి చొరబడేలా డీల్ చేస్తుంటారు. ఇవన్నీ ఇల్లీగల్ వ్యవహారాలను అరటి పండు ఒలిచినట్టు చెప్పేది ఈ ఘనత వహించిన సోషల్ మీడియా స్టార్లు, సెలబ్రిటీలే. కొందరు యూట్యూబ్ లో వెబ్ సిరీస్ లు రిలీజ్ చేసే వారు కూడా వీడియోకు ముందు ఇలాంటిదే పిచ్చి యాప్ ను పరిచయం చేసి రొంపిలోకి దింపుతుంటారు.గతంలో దగ్గుబాటి రానా - ప్రకాష్ రాజ్ కలిసి ఆన్ లైన్ రమ్మీ యాడ్ లో నటించారు. ఈ యాడ్ ద్వారా ఈ ఇద్దరూ గ్యాంబ్లింగ్ ను ప్రోత్సహిస్తున్నారని కోయంబత్తూర్ కు చెందిన ఓ సామాజిక కార్యకర్త కేసు వేశాడు. అంతే కాదు అప్పట్లో ఈ ఇద్దరి తీరుపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు కూడా వచ్చాయి. ఇప్పుడు లేటెస్ట్ ఎపిసోడ్ తో మరోసారి విమర్శలు పెరుగుతున్నాయివీళ్లే కాదు గతంలో మంచు లక్ష్మి, హీరోయిన్ నిధి అగర్వాల్ ప్రమోట్ చేసిన బెట్టింగ్ యాప్స్ ఇష్యూస్ తెరపైకి వస్తున్నాయి. వారందరిపైనా చర్యలు తీసుకోవాల్సిందే అని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసిన వారిలో యాంకర్ శ్యామల కూడా ఉండడంతో ఆమెను అధికార ప్రతినిధి పోస్ట్ నుంచి వైసీపీ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు జనసేన నేత కిరణ్ రాయల్.ఆలిండియా గేమింగ్ ఫెడరేషన్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫాంటసీ స్పోర్ట్స్, పలు గేమింగ్ కంపెనీల సీఈఓలు, ఇంటర్నెట్ సర్వీసు ప్రొవైడర్లు, టెలికాం సర్వీసు ప్రొవైడర్లు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికాం ప్రతినిధులతో ఇటీవలే మీటింగ్ కూడా పెట్టి స్ట్రిక్ట్ గా చెప్పేశారు. ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్‌కు బానిసలై పలువురు ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని ప్రస్తావించారు. గేమింగ్ సంస్థలు జియో ఫెన్సింగ్ పాటించకపోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. నిషేధిత గేమింగ్ యాప్‌ల్లో బెట్టింగ్‌లకు పాల్పడుతున్న వారిపై 1930కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పిలుపునిచ్చింది.

# మహానగరానికి మంచినీటి గండం

✍ జయభేరి, హైదరాబాద్, మార్చి 20:



విశ్వనగరం హైదరాబాద్‌లో తాగునీటి సమస్య రోజురోజుకీ తీవ్రమవుతోంది, ముఖ్యంగా వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో ఈ సమస్య మరింత ఆందోళనకరంగా మారుతోంది. నగరానికి నీటి సరఫరా ప్రధానంగా నాగార్జున సాగర్, మంజీరా, కృష్ణా, గోదావరి వంటి జలాశయాలపై ఆధారపడి ఉంది. అయితే, ఈ జలాశయాల్లో నీటి మట్టాలు తగ్గడం, భూగర్భ జలాలు అడుగంటడం, అకాల వర్షాలు లేకపోవడం వంటి కారణాలతో తాగునీటి కొరత ఏర్పడే ప్రమాదం పొంచి ఉంది. మార్చి నాటికి, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు అధికారులు నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రజలను కోరుతున్నారు. జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం సరఫరా చేస్తున్న నీటి కంటే అదనంగా అందించే సామర్థ్యం లేదని తెలిపారు. భూగర్భ జలాలు తగ్గిన ప్రాంతాల్లో వాటర్ ట్యాంకర్ల డిమాండ్ పెరుగుతోందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు కాలనీల్లో ఇప్పటికే నీటి ఎద్దడి మొదలైందని, కొన్ని చోట్ల జలమండలి సరఫరా సరిపడక ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తోందని నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.హైదరాబాద్ మహానగరంలో భూగర్భ జలాలు అంతకంటే రెట్టింపు వేగంతో అడుగంటిపోతున్నాయి. తాజా సర్వే దీనికి సాక్ష్యంగా నిలుస్తోంది. ఔటర్ రింగ్ రోడ్డు వరకు సుమారు 948 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో జలమండలి సాంకేతిక నిపుణులతో నిర్వహించిన సర్వేలో, కేవలం 27 చదరపు కిలోమీటర్లు మినహా మిగిలిన 921 చదరపు కిలోమీటర్లలో భూగర్భ జలాలు ప్రమాదకర స్థాయిలో తగ్గిపోయినట్లు నివేదికలో తెలిపారు. హైటెక్ సిటీ, మాదాపూర్, శేరిలింగంపల్లి, కూకట్పల్లి మొదలైన 15 డివిజన్లలో అత్యధికంగా 4.5 లక్షల వాటర్ ట్యాంకర్లను 22,000 మంది పదేపదే బుక్ చేసుకున్నట్లు రికార్డులు వెల్లడించాయి. హైదరాబాద్ చరిత్రలో ఇంతవరకు ఎన్నడూ లేని విధంగా ట్యాంకర్లు ఇంత భారీ సంఖ్యలో బుక్ కావడం గమనించిన అధికారులు, భూగర్భ జలాలపై సర్వేలు చేపట్టారు. ఈ సర్వేలో ఆశ్చర్యకర వాస్తవాలు బయటపడ్డాయి. హైటెక్ సిటీ పరిసరాల్లోని ఐక్యా చుట్టూ దాదాపు 5 కిలోమీటర్ల వ్యాసార్థంలో వర్షపు నీరు భూమిలోకి ఇంకే పరిస్థితి దాదాపు లేనట్లు అధికారులు గుర్తించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది వర్షపాతం ఎక్కువగా నమోదైనప్పటికీ, సిమెంట్ టాపింగ్‌లు, ఇంకుడు గుంతలు లేకపోవడంతో పడిన వర్షం నీరంతా డ్రైనేజీ రూపంలో మూసీ నదిలోకి వెళ్లిపోతోంది.

ప్రతిరోజూ 11 వేల ట్యాంకర్లను నగరవాసులు బుక్ చేస్తున్నారు, ఇది గతంతో పోలిస్తే 100% కంటే ఎక్కువ డిమాండ్‌ను సూచిస్తోంది. హైటెక్ సిటీ, శేరిలింగంపల్లి, కూకట్పల్లి, నిజాంపేట్, ప్రగతి నగర్, మాదాపూర్, మణికొండ, ఎస్సార్ నగర్ వంటి ప్రాంతాల్లో ట్యాంకర్ల డిమాండ్ అత్యధికంగా ఉంది. భూగర్భ జలాలు తగ్గిపోవడంతో అపార్ట్‌మెంట్లలోని బోర్లు పనిచేయడం లేదు, ఫలితంగా ఈ ప్రాంతాలు పూర్తిగా జలమండలి ట్యాంకర్లపై ఆధారపడుతున్నాయి. ఔటర్ రింగ్ రోడ్డు వరకు నీటి సరఫరా కోసం జలమండలి ప్రస్తుతం 81 వాటర్ ఫిల్లింగ్ స్టేషన్లను నిర్వహిస్తోంది. అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మరో 17 స్టేషన్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. 2024లో హైదరాబాద్ నగరానికి 586 ట్యాంకర్లతో సరఫరా జరిగితే, ప్రస్తుతం 678 ట్యాంకర్లను ఉపయోగిస్తోంది. ఈ అదనపు డిమాండ్‌ను తీర్చేందుకు జలమండలి సిబ్బందిని కూడా నియమించింది.ఈ సంక్షోభానికి పరిష్కారంగా, ప్రభుత్వం మిషన్ భగీరథపథకం ద్వారా నీటి సరఫరాను మెరుగుపరిచే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, వేసవిలో డిమాండ్ పెరిగే కొద్దీ ఒత్తిడి పెరుగుతోంది. అదనంగా, చెరువులు, కాలువల ఆక్రమణలు తొలగించడం, వర్షపు నీటి సంరక్షణను ప్రోత్సహించడం వంటి చర్యలు చేపడుతున్నారు. అయినప్పటికీ, నీటి వినియోగంలో ప్రజల సహకారం లేకుండా ఈ సమస్యను అధిగమించడం కష్టమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముందస్తు జాగ్రత్తగా, నీటిని వృథా చేయకుండా ఉపయోగించడం, రీసైక్లింగ్‌ను ప్రోత్సహించడం, చిన్నపాటి నీటి నిల్వలను ఏర్పాటు చేసుకోవడం వంటివి ప్రజలు చేయాల్సి ఉంది. లేకపోతే, రాబోయే నెలల్లో హైదరాబాద్‌లో తాగునీటి ముప్పు తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉంది.

## నిమిషానికి 90 వేలు

కీలక విషయాలు రాబడుతున్నారు. ఇప్పటికే 11 మంది సెలబ్రెటీలకు నోటీసులు జారీ చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేసిన కేసులో నోటీసులు అందుకున్న వారంతా ఒక్కొక్కరుగా పోలీసు విచారణకు వస్తున్నారు. తాజాగా యాంకర్ విష్ణుప్రియ పోలీసు విచారణకు హాజరయ్యారు. పంజాగుట్ట పోలీసు స్టేషన్‌కు తన లాయర్‌తో కలసి వచ్చిన విష్ణుప్రియ పోలీసులు అడిగిన సమాచారం అందజేశారు. ఆమెను క్వశ్చన్ చేసిన ఖాకీలు స్టేట్మెంట్ రిక్రాడు చేశారు. ఈ సందర్భంగా కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. తాను 15 బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినట్టు విష్ణుప్రియ పోలీసులకు వివరించారు. నిమిషం వ్యవధితో చేసే ఒక్కో వీడియోకు రూ.90 వేల వరకు వసూలు చేసినట్టు పేర్కొన్నారు. దాదాపు మూడు గంటలకుపైగా సాగిన విచారణలో బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌లో భాగంగా భారీగా డబ్బులు వచ్చినట్టు విష్ణుప్రియ అంగీకరించినట్టు సమాచారం. దీనికి సంబంధించిన బ్యాంకు లావాదేవీల వివరాలు వారికి అందజేశారు. కేసు దర్యాప్తులో భాగంగా మరింత లోతుగా విచారించేందుకు పోలీసులు ఆమె ఫోన్ కూడా సీజ్ చేశారని తెలుస్తోంది.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

రావడంతో బీజాపూర్‌దంతెవాడ సరిహద్దులను జల్లెడ పట్టాయి కేంద్రరాష్ట్ర బలగాలు. సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. గాలింపు చేపడుతుండగా బలగాలుమావోల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. గురువారం ఉదయం 7 గంటలకు మొదలైన కాల్పులు దాదాపు నాలుగైదు గంటలపాటు జరిగినట్టు తెలుస్తోంది.ఈ ఘటనలో మావోయిస్టులకు భారీ నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అడవులను గాలిస్తున్నారు. పలువురు మావోలు మృతదేహాలు లభ్యమయ్యాయి. అదే సమయంలో నారాయణపూర్‌దంతేవాడ సరిహద్దులోని తుల్తులి ప్రాంతంలో జరిగిన IED పేలుడులో ఒక జవాను మరణించాడు.గాయపడిన సైనికుడ్ని ఘటనా స్థలం నుండి తరలించారు. నిజానికి, గంగలూరు ప్రాంతంలో పెద్ద సంఖ్యలో నక్సలైట్లు ఉన్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. దీని ఆధారంగా ఈ ప్రాంతంలో ఉమ్మడిగా ఆపరేషన్ చేపట్టారు. ఒక రోజు ముందే సైనికులు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టినట్టు తెలుస్తోంది.దాదాపు మావోల అందరి మృతదేహాలను భద్రతా బలగాలు గుర్తించాయి. అయితే భారీ ఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.

ఘటనా స్థలంలో ఎదురుకాల్పులు ఆగినట్టు తెలుస్తోంది. రక్తపు టేరులుగా మారింది ఆంద్రీ అడవుల ప్రాంతం.ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు కోలుకోని దెబ్బ తగిలింది. వివిధ ప్రాంతాల్లో మావోలు భద్రతా దళాల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్లలో దాదాపు 85 మంది మావోయిస్టులు హతమయ్యారు. బస్తర్ ప్రాంతంలో దాదాపు 69 మంది ఉన్నారు. ఇప్పటివరకు జరిగిన ఘటనలో కీలక నేతలు హతమయ్యారు. అక్కడ తమ ఉనికి కోల్పోయే పరిస్థితికి చేరుకున్నారు మావోలు.వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను పూర్తిగా నిర్మూలిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పలుమార్లు చెప్పుకొచ్చారు. అందులో భాగంగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి బలగాలు. ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యం మావోలకు కోటలాంటిది. ఆ ప్రాంతంలో వారి ప్రాబల్యం బలంగా ఉండేది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పోలీసులుకేంద్ర బలగాలు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహిస్తున్న విషయం తెల్సిందే.

# అభివృద్ధికి మారుపేరు చిల్కానగర్ డివిజన్

- చిల్కానగర్ డివిజన్లో సుమారు ఒక కోటి రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**



చిల్కానగర్ డివిజన్ లో సుమారు 1 కోటి రూపాయల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి మరియు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ముఖ్య అతిథులుగా విచ్చేసి శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేశారు. బ్యాంక్ కాలనీలో సుమారు 80 లక్షల రూపాయల వ్యయంతో స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. కళ్యాణపురి ఇందిరా నగర్ కాలనీలో నూతన బోరు, మోటార్ పనులకు శంకుస్థాపన చేశారు. హైకోర్టు కాలనీ నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు మేజర్ నాలా డిసిల్టింగ్ పనులను ప్రారంభించారు. చిల్కానగర్ గుట్టపై, బ్రహ్మంగారి ఆలయం ఎదురుగా, నార్త్ కళ్యాణ్ పూరీ పార్క్ లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ నీ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లో అటు బస్తీలలో, కాలనీలలో అన్ని ప్రాంతాల అభివృద్ధి సమానంగా జరుపుతున్నామని డివిజన్ లో మౌలిక సదుపాయాలు స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్ లైన్లు, సీసీ రోడ్లు, ఓపెన్ జిమ్ లు, సీవరేజ్ లైన్లు ప్రణాళిక బద్ధంగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. అదేవిధంగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ప్రతినిత్యం ప్రజలతో మమేకమై తిరుగుతూ కాలనీలలో బస్తీలలో అధికారులతో కలిసి పర్యటిస్తూ డివిజన్ లోని 80% శాతం పనులను పూర్తి చేశారని అభినందించారు.

అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ.. చిల్కానగర్ డివిజన్ లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు వెచ్చించి అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేస్తూ ఎన్నికలలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని ముఖ్యంగా బండారి లక్ష్మారెడ్డి గారు నిధుల సేకరణలో ప్రత్యేక చొరవ తీసుకుంటున్నందుకు వారికి ప్రత్యేకంగా అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో DE వెన్నెల గౌడ్, AE రాధిక, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు, కాలనీలోని సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ బిల్లు పై విజయోత్సవ ర్యాలీ

**జయభేరి, మేడిపల్లి :**

తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు పెంపు, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అంబేద్కర్ విగ్రహం నుండి చెంగిచెర్ల చౌరస్తా వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని బోడుప్పల్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి పాల్గొని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, తన ప్రసంగంలో రేవంత్ రెడ్డి సర్కారు ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తోంది అని తెలిపారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ అంశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెరగని ముద్ర వేశారని ప్రశంసించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేశారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్, బోడుప్పల్ మాజీ తోటకూర అజయ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు



**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 10వ డివిజన్ మరియు 14వ డివిజన్లో జరుగుతున్న అండర్గ్రౌండ్ డ్రైనేజీ పనులను మాజీ మేయర్ అమర్ సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని సమీక్షించి, అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ పరిశీలనలో సీనియర్ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు బచ్చ రాజు, అనంత్ రెడ్డి, వి. సత్యనారాయణ, పాశం బుచ్చి యాదవ్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ అమర్ సింగ్ మాట్లాడుతూ.. డ్రైనేజీ వ్యవస్థను సమర్థవంతంగా అభివృద్ధి చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అలాగే, పనులు నాణ్యతతో, సమయానికి పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు.



## ఆర్ అండ్ ఆర్ కాలనీ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- సిద్దిపేట జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకట్ రెడ్డి

**జయభేరి, గజ్వేల్, మర్చి 20 :**

మల్లన్న సాగర్ ముంపు గ్రామాలు ఆర్ అండ్ ఆర్ కాలనీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిద్దిపేట జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకట్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం మల్లన్న సాగర్ జలాశయం ఏర్పాటు కోసం ఖాళీ చేయించిన ముంపు గ్రామాల వాసులు ఆర్ అండ్ ఆర్ కాలనీలో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని, ఎన్నో హామీలు ఇచ్చి గజ్వేల్ సమీపంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏర్పాటు చేసి వారికి ఉపాధి లేకుండా అన్యాయం చేశారని, 18 సంవత్సరాలు నిండిన కొంతమంది యువకులకు, 65 సంవత్సరాలు నిండిన వృద్ధులకు ఇంకా పూర్తిగా ప్యాకేజీలు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసులకు అండగా నిలుస్తామన్న కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు అధికారంలో ఉన్నాగాని మల్లన్న సాగర్ ముంపు గ్రామాలు ఆర్ అండ్ ఆర్ కాలనీలో నెలకొన్న సమస్యలు వెంటనే పూర్తి చేయాలని, ప్యాకేజీలు రానివారికి వెంటనే అందజేయాలని, ఉపాధి అవకాశాలను కల్పించాలని, కోరారు.

# చర్యలు తీసుకుంటూరా.. లేదా?

- కాప్రా సర్కిల్లో చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు..!?
- జోరుగా అక్రమ నిర్మాణాలు..!
- చర్యలు తీసుకుంటూరా.. లేదా? ప్రశ్నిస్తున్న స్థానిక ప్రజాసంఘాలు
- ఈ అక్రమ నిర్మాణాల పై నోటీసులు జారీ
- పట్టించుకోకుండా ధిక్కరించి అక్రమ నిర్మాణాలు

**జయభేరి, కాప్రా, :**





కాప్రా సర్కిల్లో అనుమతులు లేకున్నా.. తమకు నచ్చినట్టుగా యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేసుకుంటున్నరు. ఈ అక్రమ నిర్మాణాల పై



నోటీసులు జారీ చేసారు... కానీ అవేవీ పట్టించుకోకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టడం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం..? ఇక వివరాల్లోకి వెళితే కాప్రా సర్కిల్ పరిధి లోని డా. ఏఎస్ రావు నగర్, తిరుమలగిరి.. ఈసిఐఎల్ రోడ్ కు అనుకోని అక్రమ నిర్మాణం. అన్నపూర్ణ కాలనీ, డా. ఏఎస్ రావు నగర్, మౌలాలి లో అక్రమ నిర్మాణం, ఎపి ఎచ్ బి కాలనీ లక్ష్మి నగర్, మౌలాలి అక్రమ నిర్మాణంలో ఎలాంటి అనుమతులు లేవు. ఆయినా సరే అక్రమ కట్టడాలు కొనసాగుతున్నాయి. గతంలో కూడా కమర్షియల్ షట్టర్లు నిర్మాణం జరగకూడదని అధికారులు నోటీసులు జారీచేసిన చెంప పెట్టుగా అక్రమ నిర్మాణం కొనసాగుతూనే ఉంది. ఇక ఈ అక్రమ నిర్మాణదారుడికి ఎలాంటి భయం లేకుండా నేను ఇంతే అనే రీతిలో అక్రమ నిర్మాణం కొనసాగిస్తూనే ఉన్నాడు. అంటే అధికారులకు అడిగింది ఇచ్చుకున్న, ఇక నాకేంటి భయం..? యధేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేసుకోవచ్చు! అనే రీతిలో తన పని తాను చేసుకుంటూ అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోస్తున్నడు.. ఈ అక్రమ నిర్మాణ యజమాని.. దీనిపై ఇప్పటికే నోటీసులు జారీ చేసిన దానికి దిక్కులేదు.. ఇక ఏం నోటీసులు జారీ చేస్తారు అంటూ స్థానికులు జిహెచ్ఎంసి అధికారులపై టౌన్ ప్లానింగ్ అధికారిపై అవినీతి ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోకపోతే పై అధికారులకు తెలియజేయాల్సి ఉంటుందని స్థానికులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## చివరికి న్యాయం గెలిసింది

- న్యాయం ఎప్పుడూ ప్రజల పక్షానే ఉంటుంది
- చిల్లర రాజకీయాలు మానుకొని హామీల మీద దృష్టి పెట్టాలి
- గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**జయభేరి, గజ్వేల్, మర్చి 20 :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పై రేవంత్ రెడ్డి వారసులు ఫోన్ టాపింగ్ విషయంలో పంజాగుట్ట పిఎస్ లో నమోదైన కేసు ఎఫ్ఐఆర్ ను హైకోర్టు గురువారం కొట్టి వేయడం చాలా సంతోషకరమని న్యాయం గెలిచిందని అన్నారు. మచ్చలేని నాయకుడు హరీష్ రావు అన్నారు. నిరాధారమైన ఆరోపణలు చేసి కక్షపూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం హరీష్ రావు ఇమేజ్ను డామేజ్ చేయాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వం చెంపచెల్లుమన్నే విధంగా హైకోర్టు తీర్పునివ్వడం ఫోన్ టాపింగ్ కేసును కొట్టి వేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. న్యాయం ఎప్పుడూ ప్రజల పక్షానే ఉంటుందని ఎన్ని రోజుల కైనా న్యాయమే గెలుస్తుందని తెలిపారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి మూర్ఖత్వపు ఆలోచనలు మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రజలకిచ్చిన 6 గ్యారంటీలపై దృష్టి పెట్టి వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. హరీష్ రావు పై ఎన్ని ఆరోపణలు చేసినా ఎన్ని అక్రమంగా కేసులు బనాయించిన ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసేదాకా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మెడల్ వంచే విధంగా ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతారని తెలిపారు. సమస్యలు పరిష్కారం అయ్యే దాకా నిద్రపోరని ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో ప్రజల పక్షాన పోరాటం చేస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పరువును తీయకుండా పరిపాలనపై దృష్టి పెట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మిడిమిడి జ్ఞానంతో మాట్లాడకుండా సత్యాలు గ్రహించి మాట్లాడాలని కేసులు బనాయించినప్పుడు పూర్తిగా వివరాలు సేకరించి కేసులు బనాయించాలని హితవు పలికారు. లేకుంటే న్యాయస్థానాలు ఇలానే ప్రభుత్వాలకు మొట్టికాయలు వేస్తారని చెంపచెల్లు మనే విధంగా తీర్పులు ఇస్తాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష పూర్తిగా వ్యవహరించిన న్యాయస్థానాల్లో న్యాయం లభిస్తుందని తెలిపారు.

## ఘనంగా ఎంపీ ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు

- ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మండల బిజెపి అధ్యక్షుడు కొరివి కృష్ణ ముదిరాజ్

**జయభేరి, మర్చి 20:**




మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలను మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల బిజెపి అధ్యక్షుడు కొరివి కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో అలియాబాద్ లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యకర్తలు, బూత్ స్థాయి కార్యకర్తలు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, మాజి ఉప సర్పంచ్ లు కలిసి ర్యాలీ గా ఈటెల రాజేందర్ నివాసానికి వెళ్లి ఆయనను పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి ఈటెల రాజేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంపీ ఈటెల రాజేందర్ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

ఆయన భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు మామిళ్ల అశోక్, బీర్పూర్ వెంకటేష్, వైస్ ఎంపిపి వంగరి ఉదయ్ కుమార్, సత్యనారాయణ, మహిళా నాయకురాలు హైమావతి రెడ్డి, సునీత నాయక్, తాడెం కుమార్, సీనియర్ నాయకులు గుడే శరత్ యాదవ్, యువమోర్చ అధ్యక్షులు , జనరల్ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, నిరుడి అశోక్, రాజి రెడ్డి, తూంకుంట నరేందర్ రెడ్డి, నాని, బూత్ అధ్యక్షులు, , నల్ల బాబు, తేజ్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్వాస మీద ధ్యాస పై అవగాహన కల్పించిన ASP మౌనిక

**జయభేరి, దేవరకొండ :**



దేవరకొండ పట్టణంలోని ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థినీ విద్యార్థులతో గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన మెడిటేషన్ కార్యక్రమంలో ASP P. మౌనిక మాట్లాడుతూ చిన్నారులు మానసిక ఒత్తిడిని జయించడం కోసం ప్రతినిత్యం మెడిటేషన్ కొనసాగించాలని అందుకోసం పాఠశాలల్లో సైతం తరగతులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సమయంలో మెడిటేషన్ విద్యార్థినీ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె తెలిపారు. మెడిటేషన్ పై పూర్తి వీడియోలు సైతం పాఠశాలలకు పంపనట్లు ఆమె తెలిపారు.

ఈ యొక్క మెడిటేషన్ సుమారు 1000 మంది పైగా విద్యార్థిని విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో దేవరకొండ సిఐ నరసింహులు, ఎస్ఐలు కోటేష్, సతీష్, కొండమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి, దేవరకొండ ఎంఈఓ మాతృనాయక్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ క్షేత్రాన్ని దర్శించుకున్న మాజీ మంత్రి

- రుద్రయాగాన్ని ప్రారంభించిన శ్రీ మాధవానంద సరస్వతి స్వామి
- వేర్వేరుగా పాల్గొన్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి



**జయభేరి, వర్గల్, మర్చి 20 :**

శ్రీ లక్ష్మి నృసింహ క్షేత్ర నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా గురువారం మాజీ మంత్రి సునీతా రెడ్డి స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే క్షేత్రంలో రుద్ర, శ్రీ సూక్త పారాయణాలు మరియు లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని రంగంపేట పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామి, శ్రీ క్షేత్రం పీఠాధిపతి మధుసూదనానంద సరస్వతి స్వామి వారల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి ఎఫ్డిసి మాజీ చైర్మన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, సిద్దిపేట జిల్లా కోర్టు జడ్జి శ్రీమతి సాయి రమాదేవి, గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, మాజీ సర్పంచ్ యాదగిరి గౌడ్, ఎంపీటీసీ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొనగా, భక్తులు విశేష సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని అర్చించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి విశ్వనాథ శర్మ ఆధ్వర్యంలో సిబ్బంది భక్తుల సౌకర్యాల కల్పనలో నిమగ్నమయ్యారు.

## పుస్తే మట్టెలు అందజేసిన మాజీ సర్పంచ్ చంద్రశేఖర్



**జయభేరి, జగదేవ్ పూర్, మర్చి 20 :**

సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం ఇటిక్యాల గ్రామంలో గురువారం ఎర్రోళ్ల బాల్ నర్సయ్య సుగుణ దంపతుల కూతురు మమత వివాహానికి పుస్తే మట్టెలు అందజేసిన గ్రామ తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మానవసేవే మాధవసేవ అని మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఆర్బిపి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందులో భాగంగా గ్రామంలో జరిగే ఆడపిల్లల వివాహానికి నా వంతు సహాయంగా పుస్తె మట్టలు అందజేయడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు 96వ పుస్తే మట్టెలు బహుకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, సేవ చేయడంలో తృప్తి ఉంటుందని, ప్రతి ఒక్కరు సేవానిరతి కలిగి ఉండాలని అన్నారు, ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ మల్లన్న జానకి రాములు, పిఎసిఎస్ డైరెక్టర్ వెంకటయ్య, మాజీ వార్డు సభ్యులు ఎర్రల జ్యోతి చంద్రయ్య, ఎర్రోళ్ల రవీందర్, రాచకొండ ఆంజనేయులు, బెంజ్ మాన్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.


# నిరుద్యోగుల కోసమే యువ వికాస పథకం

- యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు
- నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపు
- ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి



**జయభేరి, పరకాల, మార్చి 20:**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుద్యోగ యువత కొరకు చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని అర్హులైన నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు. గురువారం హనుమకొండ భవాని నగర్ ఎమ్మెల్యే నివాసంలో పరకాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాజీవ్ యువ వికాసం పథకంపై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పరకాల నియోజకవర్గ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు సాధించాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన యూత్ సభ్యులకు ఎంఎల్ఏ శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి పని చేసినప్పుడే గుర్తింపు లభిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను యువత ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, అలాగే టిఆర్ఎస్ బిజెపి నాయకులు చేస్తున్న అసత్యపు ప్రచారాలను తిప్పి కొట్టాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రాష్ట్రంలో 5 లక్షల మంది యువతకు స్వయం ఉపాధి అవకాశం కల్పించబోతున్న సందర్భంగా ధన్యవాద తీర్మానం తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి పరకాల నియోజకవర్గ యువత తరపున ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అర్హులైన నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం పథకంను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అంచలవారిగా ప్రాధన్యత క్రమంలో అమలు చేస్తున్నామని, అర్హులైన ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని, రాజీవ్ యువ వికాసం పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తామన్నారు. రాజీవ్ యువవికాసం పథకం ద్వారా 5 లక్షల మందికి రూ. 6 వేల కోట్ల రాయితీ రుణాలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ మంజూరు చేస్తుందని, ఒక్కో లబ్దిదారుడికి రూ. 4 లక్షల వరకు రుణంను మంజూరు చేస్తామని అన్నారు. 60 నుంచి 80 శాతం వరకు రాయితీతో, ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని, ఏప్రిల్ 6వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుందనీ, జూన్ 2వ తేదీన రాయితీ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనుంది అని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హాయంలో ఇప్పటి వరకే 56వేల పైచిలుకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని, జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు విడుదల చేస్తున్నామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తు, ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నామన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో నియోజకవర్గంలో మెగా జాబ్ మేళాను నిర్వహించబోతున్నామని, అలాగే మహిళల సంక్షేమమే ధ్యేయంగా నియోజకవర్గంలో పాల డైరీల ఏర్పాటు కోసం ముల్కనూర్ డైరీలో ట్రైనింగ్ ఇప్పించే కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నామన్నారు.



## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బారు అరవింద్

**జయభేరి, గజ్వేల్, మర్చి 20 :**

మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ గారి జన్మదిన సందర్భంగా వారి నివాసంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది... ఈ కార్యక్రమం లో ఆనంద్ సాయి గౌడ్, సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆలేటి సుమతి, టౌన్ వాయిస్ ప్రెసిడెంట్ మంతూరి మమత పాల్గొనడం జరిగింది..

## పూర్వ విద్యార్థి తను చదువుకున్న పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందజేత

- సుమారు దాన్ని విలువ 50 వేల రూపాయలు




**జయభేరి, గజ్వేల్, మర్చి 20 :**

గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామ వాస్తవ్యుడైన కామేపల్లి హరీష్ కుమారుని పుట్టినరోజు సందర్భంగా తను చదువుకున్న పాఠశాలకు, విద్యార్థులకు తాగునీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సుమారు 50 వేల విలువ చేసే వాటర్ ప్యూరిఫైయర్ ను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు మాత్రమే అన్ని రకాల సృజనాత్మక నైపుణ్యాలు ఉన్నాయని వారే ఎక్కువగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తున్నారని తెలిపారు. మన ఊరి విద్యార్థులను అన్ని సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. విద్యార్థుల మధ్య తన కొడుకు పుట్టినరోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నాగభూషణం, టీచర్లు భద్రమ్మ, సురేష్, నాగరాణి, ఏఏపిసి చైర్మన్ కృష్ణవేణి, ఎస్జీటీయూ అధ్యక్షుడు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ కు కనువిప్పు కలగాలి

- నాచగిరి క్షేత్రంలో డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి ప్రత్యేక పూజలు



**జయభేరి, వర్గల్, మర్చి 20 :**

స్థానిక ఎమ్మెల్యే కెసిఆర్ గజ్వేల్ ప్రజలకు అందుబాటులోకి రావాలని ప్రార్థిస్తూ గురువారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే కెసిఆర్ కు కనువిప్పు కలిగించాలని ప్రార్థిస్తూ సిద్దిపేట కలెక్టరేట్ నుండి గవర్నర్ నివాసం ఉండే రాజ్ భవన్ వరకు చేపట్టిన పాదయాత్ర విజయవంతం కావాలని నాచగిరి దేవుడికి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు అందించి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు.

## ఈటలలకు పుట్టినరోజు శుభాకాంక్షలు

- డా.పగడాల కాళీ ప్రసాద్



**జయభేరి, పరకాల, మార్చి 20:**

ఈటలలకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెల్పిన డా.పగడాల కాళీ ప్రసాద్. ఈ కార్యక్రమంలో ఖాళీ ప్రసాద్ తో పాటుగా పరకాల టౌన్ అధ్యక్షులు గాజుల నిరంజన్, నడికూడా మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్ ఆత్మకూరు మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి సంగం మండల అధ్యక్షులు చంద్రమౌళి జిల్లా ఉపాధ్యక్షులు పగడాల రాజకుమార్, జిల్లా కార్యదర్శి కూతురు రాజు, మాజీ మండల అధ్యక్షులు బుట్టి కుమార్ స్వామి, రహమతుల్లా, మాజీ ఎంపిటీసీ యాదగిరి రావు, జంగిలి నాగరాజు, సురచందర్, ముష్కి దేవేందర్ శివప్రసాద్, దండు సురేష్, శివకుమార్, లాధ్య రాజేష్, కుమారస్వామి, సురేష్, పైడి ఆచారి, నిఖిల్, రవి పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దామెర చెరువును మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**జయభేరి, పరకాల, మార్చి 20:**

గురువారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు టి యు ఎఫ్ ఐడిసి, మున్సిపాలిటీ, ఇరిగేషన్ శాఖ అధికారులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ వెజిటెబుల్ మార్కెట్ ను పరిశీలించారు. దామెర చెరువు ప్రాంతాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం స్వయానా బైక్ నడుపుతూ దామెర చెరువు కట్ట, తదితర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దామెర చెరువు ప్రాంతాన్ని మినీ ట్యాంక్ బండగా త్వరలో అభివృద్ధి చేయబోతున్నామని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ కు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు.

దామర బండ్ ప్రాంగణంలో గ్రీనరీ, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్, సైకిల్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, స్పోర్ట్స్, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ను అమలు చేయబోతున్నాం అన్నారు. నియోజకవర్గంలోని యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు పొందాలన్నారు. కన్సల్టెన్సీ ద్వారా పరకాల పట్టణ అభివృద్ధికి డిపిఆర్ ను తయారు చేశామని, దానికి అనుగుణంగా పనులను చేపడుతున్నామని అన్నారు. వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు చేపడుతున్నామన్నారు. ఇంటిగ్రేటెడ్ వెజిటేబుల్ మార్కెట్ ప్రాంతాన్ని స్పోర్ట్స్ స్టేడియం లా మార్చుతామని అన్నారు. దీనికి సంబంధించిన విధివిధానాలను రూపొందించాలని అధికారులకు తెలియజేశారు. ఈ స్పోర్ట్స్ స్టేడియంలో ఇండోర్ స్టేడియం, ఫుట్ బాల్, స్విమ్మింగ్ పూల్, తదితర వాటిని ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు.



## హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

- ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావు క్లీన్ చిట్ ఇచ్చిన హైకోర్టు
- గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

**జయభేరి, గజ్వేల్, మర్చి 20 :**

రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా బనాయించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు క్లీన్ చిట్ ఇచ్చి హైకోర్టు కేసు కొట్టి వేయడం ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. నిరంతరం ప్రజాసేవలో ఉండి అటు తెలంగాణ ఉద్యమంలో ఇటు అధికారంలో ప్రజల సంక్షేమం కోసం పనిచేసిన హరీష్ రావు గారి మీద కేసులు పెట్టి నియంత్రించాలనుకోవడం ప్రభుత్వం యొక్క మూర్ఖత్వమే అని ఈ తీర్పుతో తేటతెల్లమైందన్నారు. 15 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మీద ప్రజల పక్షాన ఉండి అలుపెరుగని పోరాటం నిర్వహిస్తున్న హరీష్ రావు గారి గొంతు నొక్కడానికి ఈ అక్రమ కేసులు బనాయించారని కేసులో ఎటువంటి పస లేకపోవడం వల్లనే కేవలం రాజకీయ దురుద్దేశంతోనే కేసు పెట్టారని గ్రహించిన హైకోర్టు ఈ కేసును కొట్టివేయడం ప్రజాస్వామ్యం మీద నమ్మకాన్ని కలిగించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అన్నవి గాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి వాటినుండి ప్రజల దృష్టి మరల్చడానికి ప్రతిపక్ష నాయకుల మీద కక్ష సాధింపు చర్యలు చేపట్టి అక్రమ కేసుల్ని బనాయించే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రజల పక్షాన పోరాటం చేసే నాయకులు కేసులకు భయపడరని న్యాయస్థానాల ముందు తమ బలమైన వాదనను వినిపించి తమ నిర్దోషిత్వాన్ని నిరూపించుకోగలరని ఈ కేసు ద్వారా నిరూపితమైందన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి చట్టం మీద అవగాహన లేకుండా కేవలం హరీష్ రావు గారి మీద కక్ష సాధింపులో భాగంగా ఈ కేసులో అన్యాయంగా ఇరికించే ప్రయత్నం చేస్తే దానిని హైకోర్టు అడ్డుకోవడం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన హామీల మీద దృష్టి పెట్టి వాటిని అమలు చేయాలని లేని పక్షంలో ప్రజల పక్షాన ఎంతటి పోరాటానికైనా తాము సిద్ధంగా ఉంటామని హెచ్చరించారు.

# మన అగ్రిటెక్ ను సందర్శించిన కలెక్టర్



**జయభేరి, వరంగల్, మార్చి 20:**

వరంగల్ ఏనుమాముల మార్కెట్ లో ఆధునిక వ్యవసాయ పరికరాలతో నెలకొల్పబడిన మన అగ్రిటెక్ సంస్థను నేడు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద సందర్శించారు. మన అగ్రిటెక్ లో నూతనంగా ఏర్పాటు చేసిన డ్రోన్ స్ప్రేయర్ ను కలెక్టర్ సత్య శారద, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యి డ్రోన్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మన అగ్రిటెక్ లో ఏర్పాటు చేసిన ఒక్కో స్టాల్స్ ను కలెక్టర్ వీక్షించారు. ఈ సందర్భంగా సంస్థ అధినేత పాషికంటి రమేష్ స్టాల్స్ లో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలను కలెక్టర్ కు వివరించారు. నూతనంగా ఆవిష్కరించిన డ్రోన్ ప్రత్యేకతలను వివరిస్తూ ఆధునిక వ్యవసాయంలో రైతులకు మన అగ్రిటెక్ ద్వారా గత 8 సంవత్సరాలుగా అందిస్తున్న సేవలను ఛాయాచిత్రాల ద్వారా కలెక్టర్ కు వివరించారు. మునుముందు తాము అందిస్తున్న ఆధునిక వ్యవసాయ పరికరాలకు రైతులకు కావాల్సిన సబ్సిడీ కల్పించి తోడ్పాటునందిచాలని మన అగ్రిటెక్ అధినేత పాషికంటి రమేష్ కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా మన అగ్రిటెక్ అందిస్తున్న సేవలను కలెక్టర్ అభినందించారు. రైతులకు కావాల్సిన సబ్సిడీ విషయంలో కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏనుమాముల మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ పెద్దలు, మార్కెట్ ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట మేరకు అన్ని హామీలు నెరవేరుస్తాం

- ఎమ్మెల్యే బాలు నాయక్



**జయభేరి, చింతపల్లి :**

చింతపల్లి మండల పరిధిలోని కిష్టరాయిన్ పల్లి, PK మల్లేపల్లి, M. మల్లేపల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు, తక్కళ్ళపల్లి గ్రామం నుండి M. మల్లేపల్లి వరకు 4కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఎమ్మెల్యే కి పలు గ్రామల నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు.

రాష్ట్రంలో పాలకుల చేతుల్లో నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు.

గ్రామాభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను గ్రామ ప్రజలందరికీ చేరే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా నాయకులు, మండల ముఖ్య నాయకులు, మాజీ ఎంపీపీలు, మాజి జడ్పీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సింగల్ విండో చైర్మన్లు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ శాఖ విభాగం అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానం

- బొచ్చు కోమల, జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్



**జయభేరి, పరకాల, మార్చి 20:**

గురువారం హనుమకొండ భగవాన్ నగర్ లో పరకాల శాసనసభ్యులు గౌరవ రేవూరి ప్రకాష్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిరుద్యోగ యువత కొరకు చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా శాలువతో సత్కరించిన యూత్ కాంగ్రెస్ హన్మకొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొచ్చు కోమల.

# మణుగూరు ఏరియా మణుగడ కోసం

- సింగరేణి పరిరక్షణ, మణుగూరు ఏరియా మణుగడ కోసం కూనంనేని, కోదండరాం లకు ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేత.

జయభేరి, మణుగూరు :



సింగరేణి పరిరక్షణ, మణుగూరు ఏరియా మనుగడ నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ, కాంటాక్ట్ కార్మికులకు వేతన పెంపు, ఆదివాసి పల్లెలకు మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రభుత్వం స్పందించేలా చూడాలనీ, తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాల నేపథ్యం లో సభలో చర్చించాలని పరిష్కార మార్గం చూపాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో హైదరాబాదులో సిపిఐ కార్యాలయం ముఖ్ధుమ్ భవన్ లో కొత్తగూడెం శాసనసభ్యులు, శాసనసభా పక్ష నేత కూనంనేని సాంబశివరావు కి, తెలంగాణ జన సమితి అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం కి ఆయన స్వగృహంలో వినతి పత్రాలు అందజేసినట్లు గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి వెన్నెముక దక్షిణాది పరిశ్రమలకు ఆయువుపట్టు సింగరేణి విద్యుత్ ఉత్పత్తిలో బొగ్గు ఆధారిత థర్మల్ పవర్ స్టేషన్లదే ఎనభై నాలుగు శాతానికి పైగా పై చేయి అని అదేవిధంగా కోల్ బెల్ట్ ప్రాంత అభివృద్ధిలో సింగరేణి పాత్ర మరువలేనిదనీ ప్రత్యక్షంగా పరోక్షంగా వేలమందికి ఉపాధి కల్పించడంతోపాటు కళకళలాడిన కోల్ బెల్ట్ ప్రాంతం కొత్త గనులు రాకపోగా ఉన్న గనులకు విస్తరణ అడ్డంకులు ఏర్పడడంతో కోల్ బెల్ట్ ప్రాంతం పూర్వ వైభవం పై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి అని,సింగరేణి ఉద్యోగులకు, కాంట్రాక్ట్ కార్మికులకు సంస్థపై ఆధారపడి జీవిస్తున్న అనేక మంది కుటుంబాలకు అభద్రతాభావం భావం నెలకొందన్నారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లో కూడా కొత్త గనులు ప్రారంభించలేదనీ. ప్రస్తుతం బొగ్గు ఉత్పత్తి వెలికి తీస్తున్న గనులకు విస్తరణ అనుమతులు రాని పరిస్థితనీ మణుగూరు ఓసి విస్తరణ కై జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పిసా గ్రామసభలలో రైతులు సానుకూలంగా స్పందించని పరిస్థితి కారణం భూములు కోల్పోతున్న కుటుంబాలలో ఒకరికి సింగరేణి ఉద్యోగం మరియు మెరుగైన ప్యాకేజీ ప్రకటించాలన్నది భూనిర్వాసితుల డిమాండ్ అని ఈ ప్రక్రియ జాప్యం కావడంతో మణుగూరు ఓసి విస్తరణ పై పలు అనుమానాలు తలెత్తడంతో మణుగూరు పట్టణ అభివృద్ధి గత వైభవానికి మసకబారు తోందని వ్యాపార లావాదేవీలు పడిపోవడమే కాకుండా భవనాల, ఇండ్ల స్థలాల రేట్లు కూడా గణనీయంగా తగ్గిపోయాయన్నారు. ఎక్కడ చూసినా మణుగూరు లో టూలెట్ బోర్డులు, హౌస్ ఫర్ సేల్ బోర్డులు దర్శనమిస్తున్నాయన్నారు.మణుగూరు ఓసి లో కూడా సింగరేణి పర్మినెంట్ కార్మికులకు మరియు కాంట్రాక్ట్ కార్మికులకు కూడా ఇబ్బందులు తప్పవనే అభిప్రాయాలు తలెత్తుతున్నాయనీ. రోడ్డు మార్గం ద్వారా బొగ్గు రవాణా పూర్తిగా స్తంభించిపోయిందనీ దీంతో మణుగూరు ప్రాంత కోల్ ట్రాన్స్ పోర్ట్ రంగం ఇబ్బందుల్లో ఉందనీ, లారీలు కొనుగోలు చేసిన అప్పులకు కిస్తీలు కూడా కట్టలేని దుస్థితిలో లారీ యజమానులు ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మణుగూరు బొగ్గు పై ఆధారపడిన భారజల కర్మాగారం,భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లకు బొగ్గు దిగుమతి ఖర్చుతో కూడుకున్న పని. ఈ నేపథ్యంలో మణుగూరు ఓసి విస్తరణకు అడ్డంకులు తొలగించాలనీ సింగరేణి పరిరక్షణతో పాటు ఉభయ కుశలపరిగా రైతులను నొప్పించి కాకుండా వారిని మెరుగైన ప్యాకేజీ ద్వారా మెప్పించి భూమి తీసుకోవాలని కోరారు. అదేవిధంగా సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు వేతన పెంపుకై చర్యలు చేపట్టాలని, మణుగూరు కోల్ ట్రాన్స్ పోర్ట్ రంగానికి చేయూతనివ్వాలని,తెలంగాణ వ్యాప్తంగా ఆదివాసి గూడాలలో తీవ్రమైన త్రాగు నీటి సమస్య ఉందని దీంతోపాటు రహదారులు విద్యుత్ సౌకర్యం లాంటి మౌలిక సదుపాయాలు కల్పనకు కూడా ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు. తమ వంతు కర్తవ్యం గా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామని పరిష్కారానికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.



## మాజీ మంత్రి కేటీఆర్ ని కలిసిన మాజీ ఎమ్మెల్యే

జయభేరి, దేవరకొండ :

సూర్యాపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంకు విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ మంత్రి కేటీఆర్ ని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ కలిశారు. ఆయన వెంట PACS చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, బొడ్డు గోపాల్ గౌడ్, బాదేపల్లి పులి రాజ్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు ఊరట

జయభేరి, హైదరాబాద్, మార్చి 20ఛ

ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావుకు హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై పంజాగుట్ట పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టేసింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో హరీశ్‌రావుపై 2024 డిసెంబర్‌లో ఈ కేసు నమోదు అయింది. రాజకీయ కుట్రపూరితంగానే తనపై కేసు పెట్టారని హరీశ్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. మొదట్లో ఎలాంటి చర్యలు తీసుకోవద్దని చెబుతూ వచ్చిన హైకోర్టు ఇవాళ(20 మార్చి 2025) కీలక తీర్పు వెల్లడించింది. ఎలాంటి ఆధారాలు లేకుండా, కనీసం విచారణ చేయకుండానే పోలీసులు FIR ఫైల్ చేశారని కోర్టు తప్పుపట్టింది. సుదీర్ఘ వాదనల అనంతరం తుదితీర్పును వెలువరించింది.హరీష్ రావుపై నమోదైన కేసులో ఎలాంటి ఆధారాలు లేని అందుకే కొట్టేస్తున్నట్టు హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై బీఆర్ఎస్ నేతలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ప్రశ్నించే ప్రతిపక్షాలపై తప్పుడు కేసులు పెట్టడం సర్వసాధారమైపోయిందన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి హైకోర్టు గుణపాఠం నేర్పిందని అభిప్రాయపడ్డారు. చక్రధర్‌గౌడ్ అనే వ్యక్తి ఈ ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తన ఫోన్‌ను ట్యాప్ చేసి వేధించారని పంజాగుట్ట పోలీసులకు కంప్లైంట్ చేశారు. దీని ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఇది పూర్తిగా రాజకీయ కక్షపూరిత కేసని కొట్టేయాలని హరీశ్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై ఇరు వర్గాల వాదనలు ఫిబ్రవరి 27 నాటికే పూర్తి అయ్యాయి. తీర్పును మాత్రం హైకోర్టు గురువారం వెలువరించింది. హరీశ్‌రావు తరఫున దామ శేషాద్రినాయుడు, ఆర్ చంద్రశేఖర్‌రెడ్డి హైకోర్టులో వాదనలు వినిపించారు. ప్రభుత్వం భయభ్రాంతలుకు గురి చేసేలా కేసులు పెడుతోందని ఈ కేసులో ఎలాంటి ఆధారాలు లేవని కోర్టుకు తెలిపారు. ఈ కేసు వేసిన వ్యక్తి చక్రధర్‌గౌడ్‌పై అనేక కేసులు పెండింగ్‌లో ఉన్నాయని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. అలాంటి కేసులు ఉన్న వ్యక్తికి మద్దతుగా ప్రభుత్వం వాదనలు చేస్తోందన్నారు. ప్రత్యర్థులను రాజకీయంగా ఇబ్బంది పెట్టేందుకే ఇలాంటి చర్యలు తీసుకుంటున్నారని వాదించారు. ఇరు వర్గాల వాదనలు విన్న హైకోర్టు కేసును బలపరిచే ఎలాంటి సాక్ష్యాలు లేవని తేల్చింది. అందుకే ఈ కేసు కొట్టేస్తున్నట్టు తీర్పు ఇచ్చింది. ఇప్పటికే ఇలాంటి ఫోన్ ట్యాపింగ్ కేసులో కొందరు అధికారులు ఇరుక్కున్నారు. ఆ కేసు సాగుతున్న టైంలోనే హరీశ్‌రావుపై కేసు నమోదు కావడం అప్పట్లోనే సంచలనంగా మారింది. ఆయన్ని కూడా అరెస్టు చేస్తారనే ప్రచారం జరిగింది. ఇంతలో హైకోర్టు జోక్యంతో కేసు విచారణకు అడ్డంకి ఏర్పడింది. ఇప్పుడు ఏకంగా కేసు కొట్టేయడంతో ఏం చేయనున్నారనే ఉత్కంఠ నెలకొంది.

## హామీల అమలులో చిత్తశుద్ధి చాటుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- ఇందిరమ్మ రాజ్యంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లులను చట్టసభలో ఆమోదించడం చారిత్రాత్మక విషయం
- బిల్లు చట్టబద్ధతకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదములు
- అనంతగిరి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి

జయభేరి, కోదాడ:



శాసనసభలో బిసి రిజర్వేషన్ ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడంపై అనంతగిరి మండల కేంద్రంలో అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు గురువారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ మరియు బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లులను చట్టసభలో ఆమోదించడం చారిత్రాత్మక విషయమని, దేశ చరిత్రలోనే ఇలాంటి బిల్లుకు చట్టబద్ధత చేసింది తెలంగాణ ప్రభుత్వం మాత్రమే అన్నారు. ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42% రిజర్వేషన్ సబ్ కమిటీలకు చైర్మన్గా వ్యవహరించి ఈ రెండిటిని చట్టాలలో అమలయ్యే విధంగా ప్రత్యేక కృషిచేసిన రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.. ఈ రెండు బిల్లులను చట్టసభలో ఆమోదం చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని మరోసారి రుజువైందన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి , సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు బానోతు బాబు నాయక్, గుర్రం వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు, ఈదుల కృష్ణయ్య, మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు మాజీ వైస్ ఎంపీపీ రామ ,అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, బుర్ర నరసింహారెడ్డి, కిరణ్ రెడ్డి, రాఘవరెడ్డి , బోడెపుడి సత్యనారాయణ, హనుమంతు వెంకటేశ్వర్లు, కంటూ వేణు, మట్టపల్లి రామకోటయ్య, నాగేంద్రబాబు, బానోతు నాగార్జున, భూక్య రవి, మొక్క కాశి, హటియ నాయక్ ,గద్దె రామారావు, బానోతు వేణు, సుఖియా, వెంకటేశ్వర్లు, ముస్కు మధుసూదన్ రెడ్డి , సాదే కోటేశ్వరరావు భూక్య బాబురావు, వేదాంత రావు, పల్లె సుక్కయ్య, కత్రం నాగేందర్ రెడ్డి, నారాయణ, నరేష్, కోటయ్య మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఎస్పీ మౌనికను మర్యాదపూర్వకంగా కలిశారు

- ఆర్టీసీ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు, అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ ఏఎస్పీ మౌనికను ఆర్టీసీ డిపో మేనేజర్ తల్లాడ రమేష్‌బాబు, అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాబోయే శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ తలంబ్రాల బుకింగ్స్ కరపత్రాన్ని అందజేసి వివరించారు. డీఎం మాట్లాడుతూ ఆర్టీసీ లాజిస్టిక్ (కార్గో) పార్సిల్ సర్వీస్‌ద్వారా రూ.151 చెల్లించి బుక్ చేసుకుంటే ఇంటి వద్దకే తలంబ్రాలను అందజేస్తామన్నారు. ఆన్లైన్లో బుకింగ్ సౌకర్యం కూడా ఉందని తెలిపారు. దేవరకొండ నియోజకవర్గ భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వారి వెంట కార్గో ఇంచార్జి హరిలాల్ ఉన్నారు.

## రమావత్ రవి ఆర్థిక సహాయం

- బిఆర్ఎస్ యువ నాయకుడు అభిషేక్ నాయక్



జయభేరి, కొండమల్లేపల్లి :

బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు అభిషేక్ నాయక్ మల్లేపల్లి కేశ్యతండాలో నివాసముంటున్న రమావత్ రవి తండ్రి పకీరా కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతుండగా అభిషేక్ నాయక్ ఈ విషయం అతని దృష్టికి వెళ్లగా వెంటనే స్పందించి 20000 రూపాయల ఆర్థిక సహాయం అందించి భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందుల్లో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు అభిషేక్ నాయక్, భానా, బిచ్చా సేత్య, చందు, లక్ష్మణ్ నాయక్, మల్లేష్, విశాల్, జానీ, ఈశ్వర్, రాజా, రవి, పవన్, నందు, గణేష్, తండా యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు. బాధితుడు రమావత్ రవి మాట్లాడుతూ.. అవసరమైన సమయంలో నాకు సహాయం చేసినందుకు అభిషేక్ నాయక్ కు ధన్యవాదాలు తెలియజేసినారు.

## ఏపీకి నలుగురు సలహాదారులు



జయభేరి, విజయవాడ, మార్చి 20

ఆంధ్రప్రదేశ్‌లో వివిధ రంగాల్లో అభివృద్ధి కోసం ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా రంగాల్లో నిపుణులను ప్రత్యేక సలహాదారులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వీళ్లంతా ఆయా పదవుల్లో రెండేళ్లపాటు ఉంటారు. వీళ్లకు కేబినెట్ హోదాతోపాటు పదవులు లభించాయి. ప్రభుత్వం నియమించిన సలహాదారులు వీళ్లే... సుచిత్ర ఎల్ల (భారత్ బయోటెక్ సంస్థ ఎండీ) చేనేత, హస్తకళల అభివృద్ధి, శ్రీధర ఫణిక్కర్ సోమనాథ్(ఇస్రో మాజీ ఛైర్మన్ )స్పేస్ టెక్నాలజీకి, సతీష్‌రెడ్డి (కేంద్ర రక్షణశాఖ సలహాదారు)ఏరోస్పేస్, డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్, కేపీసీ గాంధీ (ప్రముఖ ఫోరెన్సిక్ శాస్త్రవేత్త)ఫోరెన్సిక్ సైన్స్ రంగం.

### సుచిత్ర ఎల్ల

భారత్ బయోటెక్ సంస్థ సహ వ్యవస్థాపకురాలు అయిన సుచిత్ర ఎల్ల. భారత్ బయోటెక్ ఎండీగా ఉంటూనే, ఎల్ల ఫౌండేషన్ రన్ చేస్తున్నారు. చేనేత, హస్తకళల రంగ అభివృద్ధికి సలహాలు ఇస్తారు. చేపట్టాల్సిన ప్రణాళికలు గురించి ప్రభుత్వానికి సలహాలు ఇస్తారు. ప్రపంచ వ్యాప్తంగా అనుసరిస్తున్న ఉత్తమ విధానాలు రాష్ట్రంలో అమలు అయ్యేలా సూచనలు చేస్తారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అనుసరించాల్సిన మార్కెటింగ్ వ్యూహాలపై కూడా చర్చిస్తారు. ఈ రంగంలోకి పెట్టుబడులను ఆహ్వానించి ఏపీ చేనేత బ్రాండ్‌ను ఇంప్రూవ్ చేయడం వీళ్ల టార్గెట్. ముఖ్యంగా మహిళలను ప్రోత్సహించనున్నారు. ప్రత్యేక కళలకు జీఐ, మేధో సంపత్తి హక్కులు పొందేందుకు సహకారం అందిస్తారను ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

### సతీష్‌రెడ్డి

డీఆర్‌డీఓ ఛైర్మన్‌గా వ్యవహరించిన సతీష్‌రెడ్డి చాలా కీలకమైన పదవుల్లో ఉంటూ దేశాభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించారు. రక్షణశాఖకు సలహాదారుగా పని చేస్తున్నారు. ఏపీని ఏరోస్పేస్, డిఫెన్స్ పరిశోధన, తయారీ రంగానికి గమ్యస్థానంగా మార్చడం ప్రభుత్వం టార్గెట్. దీనికి చేపట్టాల్సిన కార్యచరణ, అనుసరించాల్సిన వ్యూహాలను చర్చిస్తారు. లేటెస్ట్ రక్షణ, సాంకేతికతలకు అనుగుణంగా సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ల ఏర్పాటుకు సూచనలు సలహాలు ఇస్తారు. ప్రపంచ స్థాయి రక్షణ సంస్థల పెట్టుబడులు పెట్టేలా అవసరమైన గ్రౌండ్‌ను ప్రిపేర్ చేయడం కూడా ఈయన పనుల్లో ఒకటి.

### కేపీసీ గాంధీ

సీఎఫ్ఎస్ఎల్‌లో పని చేసిన ప్రముఖ ఫోరెన్సిక్ సైన్స్ శాస్త్రవేత్తే డాక్టర్ కేపీసీ గాంధీ. ప్రస్తుతం ట్రూత్ ల్యాబ్స్ ఏర్పాటు చేసుకొని సేవలు అందిస్తున్నారు. గతంలో ఏపీ , పశ్చిమబెంగాల్, జమ్ము కశ్మీర్‌కు సలహాదారుగా పని చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఫోరెన్సిక్ సైన్స్ ప్రయోగశాల డైరెక్టర్‌గా పని చేస్తూనే రిటైర్ అయ్యారు. ఫోరెన్సిక్ సైన్స్ రంగంలో రాష్ట్రంలో ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు గురించి సలహాలు ఇస్తారు. వివిధ దేశాల్లో అనుసరిస్తున్న వ్యూహాలను గమనిస్తారు. నేరస్తుల గుర్తింపు కోసం ఫోరెన్సిక్ డేటా ఇంటిగ్రేషన్‌కు హెల్ప్ చేస్తారు. ఈ టెక్నాలజీని డెవలప్ చేసేందుకు సహకరిస్తారు. కొత్తగా వచ్చిన టెక్నాలజీతో ఫోరెన్సిక్ ల్యాబ్ ఏర్పాటు చేసేందుకు సూచలు ఇస్తారు. రాష్ట్రంలో ఫోరెన్సిక్ సైన్స్ ఎడ్యుకేషన్ ఏర్పాటు చేసేలా వివిధ సంస్థలను ఒప్పించే బాధ్యత అప్పగించారు.

### సోమనాథ్

స్పేస్ టెక్నాలజీ రంగంలో నాలుగు దశాబ్దాల అనుభవం ఉంది. 2022 నుంచి మూడేళ్ల పాటు ఇస్రో ఛైర్మన్‌గా సేవలు అందించారు. ఇప్పుడు విక్రమ్ సారాభాయి స్పేస్ సెంటర్‌లో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ రంగాల్లో స్పేస్ టెక్నాలజీ వాడుకొని సేవలు సులువుగా అందించేందుకు విధానాలు రూపొందిస్తారు. ముఖ్యంగా వ్యవసాయం, విపత్తు నిర్వహణ, అర్బన్ ప్లానింగ్, వాతావరణ మార్పులు ఇలా వీటిలో స్పేస్ టెక్నాలజీ వాడుకొని ప్రజలకు ఉపయోగపడటంపై దృష్టి పెట్టనున్నారు.

## ఆవేర్ గ్లోబల్ ఆసుపత్రిలో టీబీ అవగాహన వారోత్సవం

జయభేరి, ఎల్బీనగర్:

ఎల్ బి నగర్ లోని గ్లేనీగల్స్ అవేర్ గ్లోబల్ ఆసుపత్రిలో టీబీ వ్యాధి అవగాహన వారోత్సవాలు నిర్వహించారు. ప్రపంచంలో సంవత్సరానికి కోటి పైగా ప్రజలు టీబీ వ్యాధిపై అవగాహన లేకపోవడం వలన వ్యాధి బారిన పడి మృతి చెందుతున్నారని, రెండు వారాల పాటు దగ్గు, ఉబ్బరం, ఆకలి కాకపోవడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వాటిని గుర్తించి వెంటనే డాక్టర్ను సంప్రదించి సరైన పరీక్షలు చేయించుకోవాలి. ఆరు నెలలు ట్రీట్మెంట్ తీసుకుంటే నయమవుతుందని సూచించారు వైద్యులు. ,ముందస్తుగానే టీబీ వ్యాధి నివారణ చర్యలతో ప్రాణాపాయం ఉండదని తెలిపారు గ్లేనీగల్స్ అవేర్ గ్లోబల్ ఆసుపత్రి వైద్యులు.

## ట్రాన్స్ ఫార్మర్ల తయారీలో ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించాలి

- అసెంబ్లీలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

జయభేరి, అమరావతి:

ట్రాన్స్ ఫార్మర్ల తయారీలో ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించాలని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. గురువారం అయన అసెంబ్లీలో మాట్లాడారు. రాష్ట్రంలో 4,58,942 విద్యుత్ స్తంభాలు, 54,231 ట్రాన్స్ ఫార్మర్ల అవసరముందని ప్రభుత్వం వెల్లడించింది. మార్చి 18న 10 వేల ట్రాన్స్ ఫార్మర్ల సరఫరాకు ఎస్పీడీసీఎల్ పరిధిలో టెండర్లు ఆహ్వానించారు. ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించాలని సీఎం చంద్రబాబు నాయుడు పదేపదే చెబుతున్నారు. కానీ రెండే కంపెనీలు అనేక ఏళ్లుగా ట్రాన్స్ ఫార్మర్లు సరఫరా చేస్తున్నాయి. 10 వేల ట్రాన్స్ ఫార్మర్ల సరఫరా బాధ్యతను కూడా ఆ రెండు కంపెనీలకే అప్పగించబోతున్నారని అన్నారు. అలా కాకుండా ఆ కంపెనీలకు 5 వేల ట్రాన్స్ ఫార్మర్లు, మరో ఐదు ఎంఎస్ఎంఈలకు ఐదు వేల ట్రాన్స్ ఫార్మర్ల సరఫరా బాధ్యతను అప్పగించాల్సిన అవసరం ఉంది. ట్రాన్స్ ఫార్మర్ల తయారీ భారీ ప్రాజెక్టు కాదనే విషయం గుర్తించాలి. అలాగే విద్యుత్ స్తంభాలు, తీగలు, కండక్టర్ల కొరతను కూడా తీర్చాల్సిన అవసరం ఉందని అయన అన్నారు.

## పర్వతాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఉద్రిక్తత



జయభేరి, మేడ్చల్:

మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి పర్వతాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఉద్రిక్తత నెలకొంది. అసలైన లబ్ధిదారులు కాకుండా ఇతరులు వచ్చి తమ ఇండ్లలో ఉంటున్నారని ఇంటి పట్టాలున్న లబ్దిదారలు ఆగ్రహం వ్యక్తం చేసారు. అయితే డబుల్ బెడ్ రూంలో ఉండేవారు గతంలో 60 గజాల స్థలం పట్టాలు ప్రభుత్వం సుమారు 400 మంది కి ఇచ్చిందని బేస్ మెట్ నిర్మాణాలు కూలగొట్టి, మీకు డబల్ బెడ్ రూములు ఇస్తామని డబల్ బెడ్ రూమ్ లు నిర్మించారని అప్పటి రాజకీయ నాయకులు మేడ్చల్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై ఆరోపణలు చేస్తున్నారు. ఇరు వర్గాల మధ్య ఘర్షణ.. తోపులాట, ఇరువర్గాలకు స్వల్ప గాయాలు అయ్యాయి. అడ్డుకున్న పోలీసులు ఇరువర్గాలని చదరగొట్టారు..



# సెంచరీ మూవీ అలాంటిదేనా?

తెలుగు సినీ పరిశ్రమలో అక్కినేని ఫ్యామిలీకి ప్రత్యేక గుర్తింపు ఉంది.అక్కినేని నాగేశ్వరరావు టాలీవుడ్ లో ఎన్నో అద్భుతమైన సినిమాలతో ప్రేక్షకులని అలరించారు. ఆయన నట వారసులుగా చాలా మంది ఇండస్ట్రీకి పరిచయం అయ్యారు. నాగేశ్వరరావు నట వారసుడిగా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చిన నాగ్... ఫ్యామిలీ ఎంటర్టైనర్ సినిమాలతో తన తండ్రి లెగసిని కొనసాగించారు. ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. నాగార్జున దారిలోనే అక్కినేని వారసులు సుమంత్, సుశాంత్, నాగచైతన్య, అఖిల్ నటులుగా సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి తమ టాలెంట్ చూపించుకుంటున్నారు. వీరంతా నటులుగా, నిర్మాతలుగా అక్కినేని మూడోతరం వారసత్వాన్ని కొనసాగిస్తున్నారు. అయితే అక్కినేని మూడు తరాల నటులు కలిసి నటించిన సినిమా మనం ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇది నాగేశ్వరరావు చివరి సినిమా కాగా, ఇందులో అక్కినేని ఫ్యామిలీ అంతా కలిసి సందడి చేశారు. ఈ మూవీ వారికి క్లాసిక్ మూవీగా నిలిచింది . డైరెక్టర్ విక్రమ్ కే. కుమార్ ఎంతో అద్భుతంగా తెరకెక్కించిన ఈ సినిమా 2014 మే 23న విడుదలై ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పుడు ఇలాంటి మూవీ కోసం నాగార్జున ఎంతో తపన పడుతున్నాడు. కింగ్ నాగార్జున 100వ చిత్రం చేరువలో ఉండగా, ఇప్పుడు ఆయన సెంచరీ మూవీపై చాలా మంది దర్శకులు కన్నేసారు. పూరి జగన్నాధ్, మోహన్ రాజా, తమిళ్ డైరెక్టర్ నవీన్ సహా పలువురు కథలు సిద్ధం చేసి నాగార్జునకు స్టోరీలు చెప్పాలని అనుకుంటున్నారట. అయితే అక్కినేని కాంపౌండ్ నుంచి తాజాగా వినిపిస్తోన్న మాట ఏంటంటే తన వందో సినిమా మనం మాదిరిగా ఓ క్లాసిక్ మూవీలా ఉంటే బాగుంటుందని ఆశ పడుతున్నారట. నాగార్జున నటించనున్న చిత్రంలో ఆయన కుమారులు నాగచైతన్య, అఖిల్ కూడా భాగమవ్వాలని...ఎవరు కథ వినిపించినా? తనతో పాటు వారసుల్ని కూడా భాగం అయ్యే కథ రెడీ చేయమని పలువురికి సూచనలు కూడా చేశారు. ల్యాండ్ మార్క్ చిత్రం కాబట్టి ఈ మూవీ ఎప్పటికీ తన కెరీర్‌లో చిరస్థాయిగా మిగిలిపోవాలని జాగ్రత్తలు తీసుకుంటున్నాడట. మరి నాగ్‌ని ఎవరు ఇంప్రెస్ చేస్తారో చూడాలి.

# వేసవిలో వినోదాల జల్లు



శ్రీవిష్ణు కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'సింగిల్'. కార్తీక్‌రాజు దర్శకుడు. అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్ పతాకంపై విద్యా కొప్పినీడి, భానుప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. మే 9న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. 'ఆద్యంతం ఆహ్లాదభరితంగా సాగే ఎంటర్‌టైనర్ ఇది. శ్రీవిష్ణు పాత్ర డిఫరెంట్ షేడ్స్‌తో సాగుతుంది. చక్కటి వినోదంతో ఆకట్టుకుంటుంది' అని చిత్రబృందం పేర్కొంది. కేతికశర్మ, ఇవాన, వెన్నెల కిషోర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: విశాల్‌చంద్రశేఖర్, సంభాషణలు: భాను భోగవరపు, నందు సవిరిగాన, రచనదర్శకత్వం: కార్తీక్‌రాజు.



# అమ్మాయిలు జాగ్రత్త పడతారు!

సత్య యాదు, ఆరాధ్య దేవి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'శారీ'. ఆర్జీవి, ఆర్వీ ప్రొడక్షన్స్ పతాకంపై రవిశంకర్ నిర్మించారు. సైకలాజికల్ థ్రిల్లర్‌గా దర్శకుడు గిరికృష్ణ తెరకెక్కించారు. ఏప్రిల్ 4న పాన్ ఇండియా స్థాయిలో విడుదలకానుంది. గురువారం ట్రైలర్‌ను రిలీజ్ చేశారు.

ఈ సందర్భంగా ఈ చిత్రానికి కథనందించిన ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ మాట్లాడుతూ 'మన వ్యక్తిగత విషయాలను అందరితో షేర్ చేసుకోవడం వల్ల జీవితంలో చాలా ఇబ్బందులొస్తాయనే అంశంతో ఈ చిత్రాన్ని నిర్మించాం. ఈ సినిమా చూశాక అమ్మాయిలు జాగ్రత్త పడతారు' అన్నారు. తనకిది డ్రీమ్ ప్రాజెక్ట్ అని కథానాయిక ఆరాధ్యదేవి ఆనందం వ్యక్తం చేసింది.



# పోలీస్ స్టేషన్‌కు రీతూ చౌదరి..

తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్స్ కేసు సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. యూట్యూబర్స్, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్స్, నటీనటులపై కేసులు నమోదు చేసి నోటీసులు జారీ చేశారు పోలీసులు. ఇప్పటికే యాంకర్ విష్ణు ప్రియ, రీతూ చౌదరి పోలీసుల విచారణకు హాజరయ్యారు. కాగా గురువారం విష్ణుప్రియను పంజాగుట్ట పోలీసులు దాదాపు 3 గంటలపాటు విచారించారు. తన లాయర్ తో కలిసి పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు వచ్చింది. ఈ విచారణలో విష్ణుప్రియ పలు కీలక విషయాలను వెల్లడించినట్లు తెలుస్తోంది. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసినట్లు పోలీసుల ఎదుట అంగీకరించింది. ఇక గురువారం మధ్యాహ్నం యాంకర్ రీతూ చౌదరీ సైతం పోలీసుల విచారణకు హాజరయ్యింది. విచారణ అనంతరం రీతూ చౌదరీ ఓ వీడియోను విడుదల చేశారు. తెలిసో తెలియకో తాను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసి తప్పు చేశానని ఒప్పుకున్నారు. గతంలో చేశానని.. బెట్టింగ్ యాప్స్ ను ఎవరూ నమ్మకండి అంటూ చెప్పింది. వాటిని నమ్మి ఎవరూ డబ్బులు మోసపోవద్దని రీతూ వీడియోలో పేర్కొంది. మరోవైపు విష్ణుప్రియ దాదాపు 15 రకాల బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసినట్లు పోలీసులకు వివరించింది. అలా ఒక్కో యాప్ కు దాదాపు రూ. 90 వేలు ఆదాయం వచ్చినట్లు తెలిసింది. ఈ విచారణలో విష్ణుప్రియ స్టేట్మెంట్ రికార్డ్ చేసిన పోలీసులు ఆమె మొబైల్ ఫోన్ సీజ్ చేశారు. ఈ కేసులో ఆమెను సుమారుగా రెండు గంటలకు పైగా విచారించినట్లు తెలుస్తోంది.



# సావిత్రి ఐటెం సాంగ్‌లో నటించిందా... అప్పట్లో ఇది సంచలనం..

సావిత్రి అంటే మహానటి.. మహానటి అంటే సావిత్రి. కొన్ని దశాబ్దాల పాటు వెండితెరను ఏలిన ఈ మహానటి అప్పట్లో చాలా మంది హీరోలతో కలిసి పని చేసింది. సావిత్రికి ముందు తర్వాత కూడా చాలా మంది హీరోయిన్స్ వచ్చిన కూడా మహానటి అనిపించుకుంది మాత్రం కేవలం సావిత్రి మాత్రమే. కథ ఏదైన సరే సావిత్రి ఉంటే ఒక నిండుదనం ఉంటుందని చాలా మంది నిర్మాతలు ఆమె కాల్షీట్స్ కోసం ఎదురు చూస్తూ ఉంటారు. స్టార్ హీరోలను మించిన ఇమేజ్‌తో రాణించిన సావిత్రి సౌత్ ఇండస్ట్రీలో ఓ సంచలనం. ప్రతి సినిమాలో ఎంతో పద్ధతిగా కనిపించే సావిత్రి ఓ ఐటెమ్ సాంగ్‌లో నటించింది. ఈ విషయం చాలా మందికి తెలియకపోవచ్చు.

నాటకాల ద్వారా గుర్తింపు తెచ్చుకున్న సావిత్రి 1949లో సినిమా ఛాన్స్ అందుకుంది. అయితే చిన్న పిల్లగా ఉందని ఆమెని రిజెక్ట్ చేశారు. అనంతరం సంసారం చిత్రంతో వెండితెరకి పరిచయం అయింది. అయితే పాతాళ భైరవి `లో డాన్స్ చేసే అవకాశం ఉందని తెలిసి ఎన్టీఆర్, ఎస్వీఆర్, మాలతి కలిసి నటించిన సినిమాలో నర్తకిగా నటించింది సావిత్రి. అప్పట్లో నర్తకి అంటే ఇప్పుడు ఐటెమ్ గర్ల్ అని చెప్పొచ్చు. `పాతాళభైరవి `లో ఆమె నర్తకిగా డాన్స్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. `రానంటే రానే పాటలో డాన్స్ చేసిన సావిత్రికి మంచి పేరు వచ్చింది. ఈ పాట అప్పట్లో ఓ ఊపు ఊపడంతో సావిత్రి జాతకం మారిపోయిందని చెప్పవచ్చు.

ఇక ఆమెకి వరుస ఆఫర్లు వచ్చాయి. పెళ్లి చేసిచూడు సినిమాతో నటిగా బ్రేక్ రాగా, దేవదాసు తో మాత్రం ఇక స్టార్ అయిపోయింది. సావిత్రి అప్పట్లో వరుసగా మూడు షిఫ్ట్ ల్లో మూడు సినిమాలు చేసి అందరిని ఆశ్చర్యపరచింది. ఈ క్రమంలో ఎన్టీఆర్, ఏఎన్నార్‌లకు దీటుగా ఎదిగింది. స్టార్ హీరోలని మించి పాపులారిటీ సంపాదించుకుంది. అయితే జీవితంలో చేజేతులారా చేసిన కొన్ని తప్పుల వలన కెరీర్ నాశనం అయింది. మధ్యలో మద్యంకి అలవాటు పడి చివరికి కోమాలోకి వెళ్లి చనిపోయిన విషయం తెలిసిందే.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com